తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
గురువారం
12 జూన్ 2025
పేజీలు : 10
Follow :



# పేదోడి సొంతింటి కల సార్ధకం

◆ కాంగ్రెస్ ప్రభుత్వంలో అర్హులందరికీ పథకాలు : ఎమ్మెల్యే మేఘారెడ్డి ◆ ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు పంపిణీ



**వనపర్తి బ్యూరో, జూన్ 11 (జనంసాక్షి)**
ఇళ్లు లేని పేదలకు అధికారంలోకి వచ్చి సంవత్సరం కాలంలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందజేస్తున్న ,చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి అన్నారు. బుధవారం అడ్డాకల్ మండలంలోని కన్మనూర్, బలీద్ పల్లి,చిన్నమునగాలచేడ్, పెద్ద మునగాలచేడు,వెల్టూర్, చిలక టోన్ పల్లి, వనపర్తి మున్సిపాలిటీ, వనపర్తి మండలంలోని ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి హాజరయ్యారు. వనపర్తి మున్సిపాలిటీ (600)వనపర్తి గ్రామీణ ప్రాంతాలు (452), అడ్డాకుల మండలం బలిద్ పల్లి కన్మనూర్, పెద్ద మునగాల్ చేడ్, చిన్నమునగల్ చేడ్,వెల్టూరు గ్రామాలలో(90)ని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గంలో 3500 ఇండ్ల మంజూరు పట్టాలను అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోనే ఇస్తున్నాం అన్నారు. వనపర్తి నియోజకవర్గంలో ఇండ్లు లేని నిరుపేదలందరికీ పారదర్శకంగా ఎంపిక చేసిన జిల్లా కలెక్టర్,అధికారులను అభినందించారు. వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పేదవాడి సొంత ఇంటి కల సార్ధకమవుతున్నందుకు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు



కేవలం రవాణా ఖర్చుతో ఉచితంగా ఇసుక పంపిణీ చేస్తుందన్నారు.నాలుగు దశాలలో ఐదు లక్షల రూపాయలు లబ్దిదారుల ఖాతాలలో జామచేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ యాదయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, పిసీసీ సభ్యులు శంకర ప్రసాద్,మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు,మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి,మున్సిపల్ మాజీ చైర్మన్ పుట్టపాకుల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, వనపర్తి పట్టణ మాజీ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## జోగులాంబ సన్నిధిలో దేవాదాయ శాఖ ప్రధాన కార్యదర్శి శైలజ రామయ్యర్

**గద్వాల నడిగడ్డ, జులై 11 (జనం సాక్షి)**
జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవాలయాన్ని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి. చిన్నారెడ్డి, జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ లతో కలిసి దేవదాయ శాఖ ప్రధాన కార్యదర్శి శైలజ రామయ్య సందర్శించారు. ఈ సందర్భంగా శ్రీ బాల బ్రహ్మేశ్వర స్వామి మరియు శ్రీ జోగులాంబ అమ్మవారి దేవాలయాలలో భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా ఆలయ అర్చకులు పౌరాణిక సంప్రదాయం ప్రకారం పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం శ్రీ బాల బ్రహ్మేశ్వర స్వామిని, శ్రీ జోగులాంబ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ, నర్సింగ రావు, అలంపూర్ మాజీ శాసన సభ్యులు సంపత్ కుమార్, ఆలయ కమిటీ చైర్మన్ నాగేశ్వర్ రెడ్డి, అలంపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడప్ప, ఆర్డీవో అలివేలు, ఆర్కిటెక్ట్ సూర్య నారాయణ మూర్తి, టెంపుల్ డిజైనర్ గోవింద హరి,ఈ.ఓ పురేందర్, తహసీల్దార్ మంజుల, మున్సిపల్ కమిషనర్ చంద్ర శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

పేట ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో

## మంత్రి వాకిటికి ఘన సన్మానం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి, జూన్ 11 (జనం సాక్షి):** నారాయణపేట జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు సరాఫ్ నాగరాజ్ నారాయణ పేట పట్టణ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బి. వెంకటయ్య ముదిరాజ్ ఉద్యోగ సంఘం నాయకులు పోలే మాని గోవిందు, జూల్ వెంకటేష్, ముదిరాజుల అడ్వకేట్ పి.పి. ఆకుల బాలప్ప, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొనంగేరి హన్మంతు, సింగల్ విండో డైరెక్టర్ సంకలపురం మల్లేష్ ఆర్టీవో డైరెక్టర్ పోషల్ రాజేష్ ,సంఘ సేవకులు డాక్టర్ కాకర్ల భీమయ్య, ముదిరాజ్ యూత్ అధ్యక్షులు ఏ. రాము, యువ నాయకులు కార్తీక్,లెక్చరర్ గోపాలకృష్ణ, బి.కె.యస్ నాయకులు ఆకుల వెంకటప్ప బుధవారం మక్తల్‌లో మంత్రి డాక్టరు వాకిటి శ్రీహరినీ శాలువాలు కప్పి మొక్కలను ఇచ్చి సన్మానం చేసు శుభాకాంక్షలు తెలిపారు. బి.సి. నాయకులైన మీకు మంత్రి పదవి రావడంతో నారాయణ పేటజిల్లాలో ముదిరాజులకు బి.సి.లకు ఎం తో ఉత్సవం వచ్చిందనీ పేర్కొన్నారు. సరాఫ్ వినొద్ కుమార్ ,రమేష్, బుర్ర బసప్ప, చెట్టు కింది సాయిలు ,సాయప్ప బోకుల రాజు, కొనంగెరి జనార్ధన్, రాజు గబ్బర్ కాశ్మీరీ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

### మంత్రి శ్రీహరిని కలిసిన జిల్లా కలెక్టర్, ఎస్పీ

**మక్తల్, జూన్ 11 (జనంసాక్షి)**
రాష్ట్ర మంత్రి, మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరిని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మర్యాద పూర్వకంగా కలుసు కున్నారు. డా.వాకిటి శ్రీహరి మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం మంగళ వారం రాత్రి మక్తల్‌కు చేరుకు న్నారు. బుధవారం మక్తల్ పట్టణంలోని మంత్రి నివాసంలో ఆయనను జిల్లా కలెక్టర్ కలిసి పుష్ప గుచ్చం అందజేసి అభినందనలు తెలియజేశారు. అలాగే జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.





### మంత్రిని కలిసిన వాణిజ్య పన్నులశాఖ అసిస్టెంట్ కమిషనర్

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):** మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరిని వాణిజ్య పన్నుల శాఖ అసిస్టెంట్ కమిషనర్ వెంకటయ్య హైదరాబాదులోని తన నివాస ంలో కలిశారు. జిల్లా అభివృద్ధిలో మీ వంతు పాత్ర పోషించాలని కోరారు.కాగా ఇద్దరూ నారాయణపేట జిల్లాకు చెందినవారు కావడం విశేషం.



## ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డికి గాయాలు

- యశోదలో ఆసుపత్రిలో పరామర్శించిన మాజీ సీఎం కేసీఆర్

**చేర్యాల, జూన్ 11 (జనంసాక్షి) :**
బీఆర్ఎస్ పార్టీ జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అస్వ స్థతకు గురయ్యాడు. మాజీ సీఎం కేసీఆర్ ఎర్రవల్లి ఫామ్ హౌస్‌లోని బాత్రూంలో కాలు జారిపోయి కింద పడి పోవడంతో రాజేశ్వర్ రెడ్డి కాలు విరిగినట్టు తెలు స్తుంది. దీంతో అంబులెన్స్‌లో ఆయనను హైదరాబాదుకు తరలించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. మాజీ సీఎం కేసీఆర్ కాళేశ్వరం కమిషన్ ముందుకు బుధవారం హాజరు కానున్న సందర్భంగా పల్లా రాజేశ్వర్ రెడ్డి, కెసిఆర్ కు సంబంధించిన ఫాంహౌస్‌కు వెళ్లారు. కేసీఆర్ ఫాంహౌస్ బాత్రూంలో బుధవారం ఉదయం ఆయన కాలు జారిపడ్డారు. దీంతో పల్లా రాజేశ్వర్‌రెడ్డికి తీవ్ర గాయాలు అయ్యాయి. పల్లా కాలు విరిగినట్లు తెలుస్తుంది ఆయన్ని యశోద హాస్పిటల్‌కు తరలించారు. కేసీఆర్ కాళేశ్వరం కమిషన్ ముందుకు హాజరుకానున్న సందర్భంగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి రాత్రి నుంచి ఆయన ఫాంహౌస్‌లో ఉన్నట్లు తెలుస్తుంది. ఎమ్మెల్యేను పలువురు చేర్యాల బీఆర్ఎస్ శ్రేణులు ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు.



## పేట అభివృద్ధిపై సంజయ్ సేథ్‌ను కలిసిన ఎంపి డికే అరుణ

కేంద్ర మంత్రులతో వరుస భేటీలు



**నారాయణపేట జిల్లా బ్యూరో, జూన్ 11 (జనం సాక్షి):**
నారాయణపేట జిల్లా అభివృద్ధిపై పాలమూరు ఎంపి డికే అరుణ భేటీ అయ్యారు. బుధవారం కేంద్రం రక్షణశాఖ సహాయ మంత్రి సంజయ్ సేథ్‌ను కలిసి నారాయణపేటలో సైనిక్ స్కూల్ ఏర్పాటు ప్రక్రియపై చర్చించారు. గత ప్రభుత్వంలో సైనిక్ స్కూల్ ఏర్పాటు ప్రక్రియ ఆగిపోయిన విషయాన్ని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెల్లారు. సాధ్యమైనంత త్వరగా నారాయణపేటలో సైనిక్ స్కూల్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎంపి ప్రత్తిపా ధనలపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించిన్నట్లు సమాచారం. అంతకు ముందు రోజు కృష్ణ-వికారాబాద్ కొత్త రైల్వే లైన్ పనులు వెంటనే ప్రారంభించాలని రైల్వే శాఖ మంత్రిని కలిసి కోరారు.



## అప్పుల పాలయ్యాం ఆర్థిక పరమైన పనులు చేయలేం

**- ఎంపీడీవోకు వినతిపత్రం సమర్పించిన పంచాయతీ కార్యదర్శులు**

**తూప్రాన్, జూన్ 11 (జనం సాక్షి):**
గత 16 నెలలుగా సర్పంచ్‌ల పదవి కాలం ముగిసిన నుండి ప్రత్యేక అధికారుల పాలన ప్రారంభమైనప్పటి నుండి గ్రామ పంచాయతీలకు ఎలాంటి నిధులు అందకపోయినా గ్రామ పంచాయతీలలో సరిపడ నిధులు లేకపోయినా, చెక్కులు పెండింగ్‌లో ఉన్న ఆర్థికపరమైన విధులు నిర్వహించలేమని గ్రామ పంచాయతీ కార్యదర్శుల జేఏసీ పిలుపుమేరకు నేటి నుండి విధులు నిలిపివేస్తున్నట్లు తూప్రాన్ ఎంపీడీవో శేషాద్రికి గ్రామపంచాయతీ కార్యదర్శులు వినతి పత్రం సమర్పించారు. చెత్త ట్రాక్టర్ నడపడం, తాగునీటి నిర్వహణ,పైపులైన్ల లీకేజీలను అరికట్టడం,పారిశుద్ధ్య పరికరాల కొనుగోలు, బ్లీచింగ్ పౌడర్ కొనుగోలు, ట్రాక్టర్ రిపేర్లు, కార్యాలయ నిర్వహణ ఖర్చులు, వీధిదీపాల కొనుగోలు నిర్వహణ, వివిధ ప్రభుత్వ కార్యక్రమాల సంబంధిత ఖర్చులు సైతం గ్రామ ప్రజలకు ఇబ్బంది కాకూడదని ఇన్నిరోజులు మా వేతనం నుండి, బయట నుండి అప్పులు తెచ్చి ఇప్పటివరకు పంచాయతీ కార్యదర్శులు ఖర్చు పెట్టడం జరిగిందికానీ, ప్రభుత్వం బిల్లులు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఖర్చు పెట్టి ఆర్థిక భారం పంచాయతీ కార్యదర్శుల మీద పెరిగిపోవడం ప్రభుత్వం నుండి ఎలాంటి నిధులు విడుదలవ్వకపోగా ప్రస్తుత పెండింగ్ బిల్లులు క్లియర్ కాకపోవడం వలన నేటి నుండి ఆర్థిక పరమైన విధులను నిలిపివేయడం జరుగుతుందన్నారు. పంచాయతీ కార్యదర్శుల రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు గ్రామ పంచాయతీల యొక్క ట్రాక్టర్ ల యొక్క తాళాలు ఎంపీడీవో అందజేసినట్లు చెప్పారు.

## సాంకేతికతతో ఫోన్ లభ్యం
## బాధితుడికి అందజేత : ఎస్సై నర్సింలు

**చిలప్ చేడ్, జూన్ 11 (జనంసాక్షి) :**




మండలంలోని రహీంగూడా తండా పంచాయతీకి చెందిన మలోత్ సుదీర్ తండ్రి రాజు నర్సాపూర్ నుండి రహీంగుడా గ్రామానికి బైక్ పై వస్తుండగా తన యొక్క శంసుంగ్ ఏ14 మొబైల్ పడిపోయినది అని చిలప్ చేడ్ పోలీస్ స్టేషన్ లో దరకాస్తు ఇవ్వగా, ఎస్సై నర్సింలు అట్టి దరకాస్తుని (CEIR) సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటి (Central equipment identity register) పోర్టల్‌లో నమోదు చేసి, అట్టి ఫోన్ ను ప్రస్తుతం వాడుతున్న వారి వద్ద నుండి రికవరీ చేసి బాధితునికి మాలోత్ సుధీర్‌కి అందజేయనైనది. ఈ సందర్భముగా పోలీస్ స్టేషన్‌లో సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటి పోర్టల్ నిర్వహణ చూస్తున్న స్టేషన్ రైటర్ చెన్నయ్య స్వామిని ఎస్సై నర్సింహులు అభినందించారు.

## 13న అండర్ 19 క్రికెట్ క్రీడాకారుల ఎంపిక

**- ఉమ్మడి మెదక్ క్రికెటర్ సోషల్ కార్యదర్శి రాజేందర్ రెడ్డి**

**సంగారెడ్డి టౌన్, జూన్ 11 (జనం సాక్షి)**
13న అండర్ 19 క్రికెట్ క్రీడాకారుల ఎంపిక నిర్వహిస్తున్నట్లు ఉమ్మడి మెదక్ క్రికెటర్ సోషల్ కార్యదర్శి రాజేందర్ రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లాలో గ్రామీణ క్రికెట్ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఉమ్మడి మెదక్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అండర్ 19 ఇంట్రా డిస్ట్రిక్టు క్రికెట్ లీగ్ మ్యాచ్లు నిర్వహించేందుకు, ఉమ్మడి మెదక్ జిల్లా నుండి 6 జట్లను ఎంపిక చేసి లీగ్ పోటీలు నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను జల్లా తుది జట్టుకు ఎంపిక చెయడం జరుగుతుందన్నారు. ఈ ఎంపిక ఈ నెల 13న సంగారెడ్డి జూబ్లీ క్లబ్ ప్రాంగణంలో గల ఎమ్మెస్ అకాడమీలో ఉదయం 10 గంటలకు, 14న సిద్ధిపేట ప్రొఫెసర్ జయశంకర మిని స్టేడియంలో 10 గంటలకు, 13న సంగారెడ్డి జిల్లా, మెదక్ జిల్లా క్రీడాకారుల ఎంపిక, 14న సిద్దిపేట జిల్లా క్రీడాకారుల ఎంపిక జరుగు తుందని, ఎంపికలో పాల్గొను క్రీడాకారులు 1.09.2006 తరువాత జన్మించిన వారు అయి ఉండాలన్నారు. సక్తి గల క్రీడాకారులు ఆధార్ కార్డు, జన్మదిన ధ్రువీకరణ పత్రం, రెండు పాస్ పోర్ట్ ఫొటోతో హాజరు కావాలని రాజేందర్ రెడ్డి తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించే బాధ్యత ప్రభుత్వానిదే

**పిఆర్‌టియూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఎల్. మల్లారెడ్డి**



**మెదక్ జిల్లా బ్యూరో, జూన్ 11 (జనం సాక్షి):**
ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించే భాద్యత ప్రభుత్వానిదే అని పీఆర్‌టీ యూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఎల్ మల్లారెడ్డి అన్నారు. బుధవారం రోజు మెదక్ జిల్లా కేంద్రంలో మాట్లాడుతూ గురువారం నుండి పాఠశాలలు ప్రారంభం అవుతున్నా ఈ రోజు వరకు పాఠశాలలో మౌలిక వసతులు లేవని కనీస సౌకర్యాలు కుడా లేవని అన్నారు. ఇప్పటికి పాఠశాల్లో విద్యార్థులకు మంచినీటి సౌకర్యం, టాయిలెట్‌లు కుడా పూర్తిగా లేవని, పాఠశాలలకు బిల్డింగ్‌లు కుడా సక్రమంగా లేవని అన్నారు. పాఠశాల అనేది విద్యార్థులను ఆకర్శించే విదంగా సర్వ హంగులతో ఉండాలే కానీ, ఎన్నో సంవత్సరాల పాత బిల్డింగ్ మాదిరిగా ఉండరాదన్నారు. ఉపాధ్యాయుల సర్దుబాటు పేరుతో 60 మంది విద్యార్థులకు ఇద్దరు ఉపాధ్యాయులను కేటాయించాలని జీవోలు తెస్తే విద్యార్థుల కు నాణ్యమైన విద్య ఎలా అందిచగలుగుతారో ప్రభుత్వ పెద్దలు చెప్పాలన్నారు. ఆలా కాకుండా ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు వుండే విదంగా ప్రభుత్వం సర్దుబాటు జీవోలో మార్పులు చెయ్యాలి అని డిమాండ్ చేసారు. ప్రాథమిక పాఠశాల్లో 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు గల విద్యార్థుల్లో బాగా చదువుతూ, చురుకుగా వుండే విద్యార్థులను గురుకులాలు, మోడల్ స్కూల్స్, నవోదయ, సైనిక్ స్కూల్స్, కస్తూరిబా పాఠశాల్లో పరీక్ష పెట్టి మరి అడ్మిషన్ చేసుకుంటే ఇంకా మధ్యాస్తంగా వుండే విద్యార్థులే కదా మా ప్రాథమిక పాఠశాలల్లో ఉండేది, అలాంటప్పుడు విద్యార్థులకు కనీస సామర్థాలు రావటం లేదని ఉపాధ్యాయులను నిందించటం ఎంతవరకు సమంజసం అని అన్నారు. అంగన్‌వాడిలను ప్రభుత్వ పాఠశాలలకు అనుసంధానం చెయ్యాలి, అంగన్ వాడి సెంటర్ లను ప్రభుత్వ పాఠశాలలకు అనుసంధానం చేస్తే అందులో గల విద్యార్థులను ప్రాథమిక పాఠశాల లో చేర్చుకొనే అవకాశం ఉందని, దాని వళ్ళ పాఠశాలల్లో ఎన్రోల్మెంట్ పెరిగే అవకాశం ఉంటు ందని ఆలా కాకుండా వారిని సపరేట్‌గా ఉంచడం వళ్ళ అంగన్వాడి విద్య పూర్తికాగానే విద్యార్థుల తల్లి దండ్రులు ప్రయివేట్ పాఠశాలలకు విద్యార్థులను పంపుతున్నారు. కాబట్టి దీన్ని ఆపాలంటే అంగన్ వాడి కేంద్రాలను ప్రాథమిక పాఠశాలలకు అనుసంధానం చేయాలనీ ఆయన అన్నారు.

# అంగన్వాడి విద్య పిల్లలకు పునాది

**- అంగన్వాడి సూపర్వైజర్ శివకుమారి**





**తూప్రాన్, జూన్ 11 (జనం సాక్షి):**
అంగన్వాడి విద్య పిల్లలకు పునాది లాంటిదని ప్రతి ఒక్కరు తమ పిల్లలను అంగన్వాడి కేంద్రాలకు తప్పనిసరిగా పంపించాలని అంగన్వాడి సూపర్వైజర్ చెప్పారు. తూప్రాన్ 8వ అంగన్వాడి కేంద్రంలో అమ్మ మాట అంగన్వాడి బడిబాట కార్యక్రమంలో భాగంగా ప్రీస్కూల్ పిల్లల తల్లులతోటి సమావేశం టిఫిన్ చేసారా సందర్భంగా ఆమె మాట్లాడారు. మూడు నుండి ఆరు సంవత్సరాల మధ్య గల పిల్లలు స్కూల్ కార్యక్రమాలు నేర్చుకోవడం వల్ల అనేక ఉపయోగాలు ఉంటాయని విద్యకు పునాది వంటిదని అన్నారు. అంగన్వాడీల కు పంపించడం వలన చిన్నారి విద్యార్థులలో మానసిక ఉల్లాసం సంతోషము స్నేహపూర్వక వాతావరణం ఆటపాటలతో మేదస్సు అభివృద్ధి చెందుతుందని చిన్నప్పటి నుంచి చదువుకోవాలన్న జిజ్ఞాస వారిలో కలుగుతుందని అన్నారు. వారిలో శారీరక అభివృద్ధి కలుగుతుందని అన్నారు. ప్రతి అంగన్వాడీ కేంద్రంలోనూ గర్భిణి బాలింత తల్లులకు, పిల్లలకు ఎగ్ బిర్యాని చేసి పెట్టినట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి అంగన్వాడి పిల్లల తల్లులు అంగన్వాడీ టీచర్లు ఇందిరా, రేణుక, శ్రీలత, ఉమా, పద్మ, సుకన్య, మమత , అంగన్వాడీ ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌హెచ్‌ఆర్సి మండల ఛైర్మెన్‌గా సంతోష్ కుమార్



**రాయికోడ్, జూన్ 11 (జనం సాక్షి)**
మండల నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ ఛైర్మెన్‌గా మహమ్మదాపూర్ గ్రామానికి చెందిన హెచ్. సంతోష్ కుమార్ నియమితులయ్యారు. ఎన్ హెచ్ ఆర్ సి జిల్లా ఛైర్మెన్ వినయ్ పవర్, వైస్ ఛైర్మెన్ విష్ణు వర్ధన్ రెడ్డిలు సంతోష్ కుమార్‌కు బుధవారం నియామక పత్రం అందజేశారు. నిరుపేద ప్రజలకు న్యాయ సేవలు అందించడం, అవినీతిని అరికట్టడం తదితరాల కోసం తమ సంస్థ పని చేస్తుందన్నారు. మండల ఛైర్మెన్‌గా తనను నియమించినందుకు సంస్థ జాతీయ,రాష్ట్ర, జిల్లా ఛైర్మెన్ లకు సంతోష్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు. సంస్థ కోశాధికారి రాజు,జిల్లా సర్పంచ్ ల సంగం మజి అధ్యక్షుడు సంగమేశ్వర్ పాటిల్,లెక్చరర్ మారుతీరావు, తదితరులు ఉన్నారు.

# ఉచిత వైద్య శిబిరానికి అన్యూహ స్పందన

**పరీక్షలతోపాటు ఉచితంగా మందుల పంపిణీ**








**సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 11 (జనం సాక్షి)**
జిల్లా కేంద్రమైన సంగారెడ్డి బైపాస్ ఎల్ఐసి కార్యాలయం ముందు 'మణి న్యూరో, డయాబెటిక్ హాస్పిటల్ లో బుధవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి అన్యుహ స్పందన లభించింది. ఉదయం 10 గంటల నుండి మూడు గంటల వరకు నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి సంగారెడ్డి రోగులే కాకుండా చుట్టుపక్కల గ్రామాల వారు హాజరై చికిత్సలు చేయించుకున్నారు. ముందుగా మణి న్యూరో, డయాబెటిక్ ఆస్పత్రిని మేనేజింగ్ డైరెక్టర్ సాహితీ రాము ఆధ్వర్యంలో బ్రహ్మశ్రీ డాక్టర్ మహేశ్వర శర్మ సిద్ధాంతి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ మహేశ్వర శర్మ సిద్ధాంతి మాట్లాడుతూ.. సంగారెడ్డి ప్రజలకు సాహితి రాము చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. న్యూరో, డయాబెటిక్ సమస్యలకు ఆధునిక చికిత్స అందించేందుకు నిష్ణాతులైన వైద్య బృందంతో కూడిన ఈ హాస్పిటల్ ప్రారంభించడం హర్షణీయమన్నారు. ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ సాహితీ రాము మాట్లాడుతూ మణి న్యూరో, డయాబెటిక్ ఆస్పత్రిలో నూతన టెక్నాలజీతో చికిత్సలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆసుపత్రిలో రోగులకు అన్ని సౌకర్యాలు ఉన్నాయని అలాగే సీనియర్ డాక్టర్లు డాక్టర్ పవన్ కుమార్, డాక్టర్ శ్రీనివాస్ లాంటి అనుభవజ్ఞులైన వైద్యులు ఆసుపత్రిలో అందుబాటులో ఉంటారని తెలిపారు. ఉచిత వైద్య శిబిరం నిర్వహించడంతో పాటు, అవసరమైన రోగులకు ఉచిత మందుల పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. డాక్టర్ పవన్ కుమార్, డాక్టర్ శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

# కొలిక్కి వచ్చిన రైతుల పంట పొలాల దారి

## రైతుల నక్ష దారి సమస్య పరిష్కరిస్తాం : టీజీఐఐసి జోనల్ మేనేజర్ అనురాధ



**తూప్రాన్, జూన్ 11 (జనం సాక్షి):**
పరిశ్రమల మండలి స్థలం నుండి 33 ఫీట్ల వెడల్పుతో 120 గజాల పొడవుతో రోడ్డు ఏర్పాటు చేయాలని రెవెన్యూ అధికారులు టిజి ఐసిసికి ఆదేశాలు ఇవ్వడంతో లక్ష దారి ఏర్పాటు చేస్తామని టీజీఐసీసీ జోనల్ మేనేజర్ అనురాధ తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా టీజీఐఐసి అధికారుల తప్పుడు సర్వేలతో ఇబ్బంది పడుతున్న రైతులకు రెవెన్యూ అధికారుల చొరవతో రోడ్డు సమస్య తీరిపోయింది. మనోహరాబాద్ మండల పరిధిలోని ముప్పిరెడ్డిపల్లి, కొండాపూర్, మజీద్ పల్లి గ్రామ శివారులో చెందిన నక్షదారిని పర్యవేక్షణ లోపంతో చుట్టుపక్కల రైతులకు ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా పరిశ్రమలకు భూములు కేటాయించడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతూ మజీద్ పల్లి ఎన్.కె గ్రామానికి వెళ్లాల్సిన పంట పొలాలకు దారి లేకుండా చేయడంతో గత కొన్ని సంవత్సరాలుగా పరిశ్రమలు రావడం రైతులు అడ్డుకోవడం ఇదే తరహాలో సమస్యకు పరిష్కారం లేకుండా పోతుంది. రైతుల విజ్ఞప్తి, పారిశ్రామిక వాడల యాజమాన్యుల చొరవతో బుధవారం నాడు ముప్పిరెడ్డిపల్లి మజీద్ పల్లి పంట పొలాలకు వెళ్లే లక్షదారిని టీజీఐసీ జోనల్ మేనేజర్ అనురాధ అడిషనల్ మేనేజర్లు తూప్రాన్ ఆర్డీవో జయ చంద్రారెడ్డి ఆదేశాల మేరకు మనోహరాబాద్ తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి ఉప తాసిల్దార్ కౌశిక ఆర్ఐ దీక్షిత్ డిజిటల్ సర్వే తో సర్వే నిర్వహించి రైతులకు 33 ఫీట్ల వెడల్పుతో 120 గజాల పొడవుతో కూడిన స్థలాన్ని కేటాయించాలని స్థానిక తహసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి టీజీఐఏసి అధికారులకు సర్వే రిపోర్టు పంపించి వాడికి రోడ్డు ఏర్పాటు అయ్యేలా చూడాలని నివేదిక ఇస్తామని తెలిపారు. దీనికి సానుకూలంగా స్పందించిన జోనల్ మేనేజర్ అనురాధ నివేదిక ప్రకారం చర్యలు తీసుకొని రైతులకు ఇబ్బంది కలగకుండా మ్యాప్‌లో రోడ్డు మార్కింగ్ పెట్టి మరోసారి ఇబ్బంది కలగకుండా చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం స్థానికంగా కేటాయించిన పరిశ్రమ యజమానులతో మాట్లాడి రైతులను వాళ్ల దగ్గర నుంచి నష్టపోయిన భూమికి పరిహారమా లేదా భూ బదలాయింపు కింద న్యాయం చేస్తామని పరిశ్రమ యజమానులకు హామీ ఇచ్చారు. ఆర్డిఓ కార్యాలయ సిబ్బంది లక్ష్మణరావు సర్వేయర్ ముప్పిరెడ్డిపల్లి మజీద్ పల్లి గ్రామాలకు చెందిన రైతులు రైతులు పెంటయ్య, పద్మయ, సంజీవ రెడ్డి శ్రీరాములు, రమేష్ అశోక్ బాల పోచయ్య, బాలయ్య,తదితరులు పాల్గొన్నారు.

# భూభారతితో రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం

## మెదక్ ఆర్‌డిఓ రమాదేవి



**మెదక్, జూన్ 11 (జనం సాక్షి):**
భూభారతి (ఆర్.వో.ఆర్) చట్టంతో రైతుల సమస్యలకు శాశ్వతంగా పరిష్కార మార్గాలు చూపుతాయని మెదక్ ఆర్డిఓ రమాదేవి తెలిపారు. బుధవారం భూభారతి రెవెన్యూ సదస్సుల నిర్వహణ తీరును పరిశీలించేందుకు మెదక్ ఆర్డీవో రమాదేవి మెదక్ మండలం ముక్త భూపతిపురం గ్రామంలో ను సందర్శించి రెవిన్యూ సదస్సును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో రమాదేవి మాట్లాడుతూ రైతులు దరఖాస్తులు పూర్తి చేసేటప్పుడు తమ సమస్యలను వివరించి చెప్పినప్పుడే పరిష్కారం లభిస్తుంది అన్నారు. దరఖాస్తు వ్రాసేటప్పుడు తగిన ఆధార పత్రాలను అధికారులకు చూపించాలని రైతులకు తెలియజేశారు. రెవెన్యూ అధికారులు కూడా రెవెన్యూ సదస్సులను సమర్థవంతంగా నిర్వహించాలని, రైతుల సమస్యలను పూర్తి వివరాలతో రికార్డులలో నమోదు చేయాలని తెలిపారు. సదస్సుకు వచ్చే ప్రతి ఒక్కరి వద్ద దరఖాస్తు స్వీకరించాలన్నారు. ఆన్లైన్ నమోదు ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ఉదయం 9 నుండి సాయంత్రం 4 గంటల వరకు అధికారులు తప్పనిసరిగా విధులలో ఉండాలని అవసరమైతే సాయంత్రం 6 గంటల వరకు ఉండి రైతు సమస్యలను పరిష్కరించాలన్నారు. దరఖాస్తు చేయడం కోసం వచ్చే వారికి హెల్ప్ డెస్క్ పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని రైతులకు తెలియజేశారు. రైతుల సమస్యలను పరిష్కరించాలన్నదే ప్రభుత్వ చేయమని అన్నారు. రెవిన్యూ సిబ్బంది, రైతులు తదితరులు ఉన్నారు.

# 'బడిబాట' బంగారు భవిష్యత్తుకు పూల బాట

## పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలలో చేరాలి : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్




**మెదక్ జిల్లా బ్యూరో, జూన్ 11 (జనం సాక్షి):**
ప్రభుత్వ బడిబాట విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు పూల బాట అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. బుధవారం బడిబాట కార్యక్రమంలో భాగంగా మంభోజిపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నుండి, ఆవుసులపల్లి ప్రాథమికొన్నత పాఠశాల వరకు (10 కిలోమీటర్ల)..10 కె రిలే వాకింగ్ సంబంధిత అదనపు కలెక్టర్ నగేష్, అదనపు ఎస్పీ మహేందర్, మెదక్ ఆర్ డి ఓ రమాదేవి, జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్, సైన్స్ అధికారి రాజిరెడ్డి, యువజన క్రీడల నిర్వహణ అధికారి ,అకాడమిక్ మానిటరింగ్ అధికారి సుదర్శన్ మూర్తి,సంబంధిత ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు, మెదక్ పట్టణ యువత , పోలీస్ యంత్రాంగంతో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ బడిబాట కార్యక్రమం 10 కె రిలే వాక్ కార్యక్రమాన్ని మంబోజి పల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నుండి. మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ జెండా ఊపి ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా నిష్ణాతులైన ఉపాధ్యాయులతో సరికొత్త సాంకేతిక విద్యా విధానం ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్నామని ప్రభుత్వ పాఠశాలలో,కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా మంచి మౌలిక వసతులు కల్పించడం జరిగిందనే విషయాన్ని ప్రజలకు తెలియజేయడం కోసం ఈ అవగాహన ర్యాలీ చేపట్టడం జరిగిందన్నారు. వినూత్న విద్యా విధానాలతో సరికొత్త ఆలోచనలతో విద్యావ్యవస్థను బలోపేతం చేసే దిశగా చర్యలు ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటుందని దానికి అనుగుణంగా జిల్లాలో బడిబాట కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం వారికి మంచి భవిష్యత్తు ఉంటుందనే విషయాన్ని వారికి వారి తల్లిదండ్రులకు చెప్పాలన్నారు. జిల్లాలో పాఠశాలకు వెళ్లనీ విద్యార్థులు ఎవరు ఉండకూడదనే ఉద్దేశం కొద్దీ నెలరోజులపాటు ఈ కార్యక్రమం ఉంటుందన్నారు. అనంతరం హౌసులపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో సమావేశం నిర్వహించి బడిబాట కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా కలెక్టర్ సుదీర్ఘంగా వివరించి విద్యార్థుల నమోదును పత్రాలను కలెక్టర్ స్వయంగా అందించారు. ఈ కార్యక్రమంలో ఇతర జిల్లా అధికారులు, ఉపాధ్యాయులు, పీఈటీలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన రైతులందరికీ పట్టాలు మంజూరు చేయాలి

**- సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్**
**- సీపీఐ ఆధ్వర్యంలో చేర్యాల తహశీల్దార్ కు వినతి**



**చేర్యాల, జూన్ 11 (జనంసాక్షి) :**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన నూతన ఆర్ఓఆర్ భూ భారతి చట్టన్ని స్వాగతిస్తున్నామమని, వెంటనే రైతుల సమస్యలు పరిష్కరిం చాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందే అశోక్ అధికారులను కోరారు. బుధవారం చేర్యాల పట్టణంలోని రైతు వేదిక వద్ద నిర్వహించిన రెవెన్యూ సదస్సులో తహశీల్దార్ దిలీప్ నాయక్ కు సిపిఐ నాయకులు మెమోరాండం సమర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. గత కొన్ని సంవత్సరాలు గా వేలాది మంది రైతులు భూ సమస్యల పరిష్కారం కోసం ఎదురు చూస్తున్న నేపద్యంలో నేడు జరుగుతున్న భూ భారతి రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకున్న ప్రతీ రైతు సమస్యను పూర్తి స్థాయిలో పరిశీలించి నిర్ణీత కాల వ్యవధిలో భూ సమస్యలు పరిష్కరించి రైతులకు పెట్టా దార్ పాస్ పుస్తకాలు మంజూరు చేయాలని, తదితర సమస్యలు పరిష్కరించాలని కోరారు. గతంలో రైతులు కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ కలిగి ఉండి మ్యూటేషన్ కాకుండా పిండిగ్‌లో ఉన్న రైతుల సమస్యలు పరిష్కరించాలని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, సిపిఐ మండల సహాయ కార్యదర్శి రామగల్ల నరేష్, మండల కోశాధికారి నంగి కనకయ్య, మండల కౌన్సిల్ సభ్యులు గజ్జల సురేందర్,కందూరి నాగరాజు, గోమవరపు నరసయ్య, అందే యాదవ్వ, రైతులు పాల్గొన్నారు.

## ధర్మాపూర్‌లో ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ



**రాయికోడు, జూన్ 11, (జనం సాక్షి) :** మండల పరిధిలోని ధర్మాపూర్ గ్రామంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజ నరసింహ ఆదేశాలతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి బుధవారం గృహ నిర్మాణ శాఖ ఏఈ సౌమ్య కాంగ్రెస్ సీనియర్ నాయకులు శాంత కుమార్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో భూమి పూజ నిర్వహించారు. శాంత కుమార్ మాట్లాడుతూ మంత్రి దామోదర్ సహకారంతో ధర్మాపూర్ గ్రామాన్ని మరింత అభివృద్ధి చేయనట్లు చెప్పారు గ్రామపంచాయతీ సెక్రటరీలు ఖదీర్ గారు,గోపి కృష్ణ,హనుమంతు, నాయకులు వెంకట్ రెడ్డి, ఉస్మాన్, ఖజా మియా, మల్లేశం,వాహెదలి, చాంద్ సాబ్,మహేష్, ప్రకాష్, బసవరాజ్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవంగా ఏరువాక పౌర్ణమి వేడుకలు



**రాయికోడు జూన్ 11 (జనం సాక్షి)**
మండల కేంద్రమైన రాయికోడు తోపాటు మండలంలోని ఆయా గ్రామాలలో ఏరువాక పౌర్ణమి వేడుకలను ప్రజలు వైభవంగా జరుపుకున్నారు. ఆయా గ్రామాలలో బసవన్న గోమాతలకు రంగురంగులతో అలంకరణ చేసి నైవేద్యాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండలంలోని అన్ని గ్రామాలలోని హనుమాన్ మందిర్ల చుట్టూ సాంప్రదాయ ప్రకారం ప్రదక్షణలు నిర్వహించారు జంబిగి కే గ్రామంలోని ఎద్దులతో పాటు వ్యవసాయ ట్రాక్టర్లాతో కూడా హనుమాన్ మందిర్ చుట్టూ ప్రదక్షిణ నిర్వహించడం అందర్నీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామ పెద్దలు ప్రముఖులు ప్రజలు రైతులు తదితరులు పాల్గొన్నారు.





## స్వయంభు శ్రీ సిద్ధి వినాయకుని దర్శించుకున్న జాతీయ స్పీకర్

**న్యాల్ కల్, జూన్ 11, (జనం సాక్షి) :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే రెండవ కాణిపాక క్షేత్రంగా విరాజిల్లుతున్న ప్రఖ్యాత స్వయంభూ శ్రీ సిద్ధి వినాయకున్ని జాతీయ స్పీకర్ దర్శించుకున్నారు. బుధవారం ఏరువాక పౌర్ణమి శుభ సందర్భంగా పొలిటికల్ కామెంటర్, జాతీయ స్పీకర్ పుష్పేంద్ర కుల్శేష్ట దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వర్షాలు విరివిగా



కురవాలని, పంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని ప్రార్థిస్తూ రేజింతల్ స్వయంభు, శ్రీ సిద్ధి వినాయకునికి ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు ఆలయ ట్రస్ట్ భక్తమండలి, వేద పండితులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఆలయ వేద పండితులు ప్రకాష్ జోషి, వెంకటేష్ జోషి, మోహన్ జోషిల వేద మంత్రోచ్ఛరణల మధ్య ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ ట్రస్ట్ భక్తమండలి సభ్యులు అల్లాడి నర్సింలు, అశోక్ రేజింతల్, శ్రీనివాస్ రెజింతల్, నీల రాజేశ్వర్, కే.రవికుమార్, బిఎల్ సింధు, సంగమేశ్వర్, పునీత్ దీక్షిత్, కల్వ చంద్రశేఖర్, ప్రమోద్ గాదేవార్, ఆనంద్ ఎర్రమల్ల, శశికాంత్ చాండే, కృష్ణ, తదితరులు ఘనంగా సత్కరించారు.

## పేదలందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు

**సదాశివపేట, జూన్ 11 (జనం సాక్షి) :** మండల పరిధి ఆత్మకూర్ గ్రామంలో అర్హులైన పేద కుటుంబాలకు ఇండ్ల స్థలాలు వెంటనే ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం ఆత్మకూర్ గ్రామంలో పేదలతో కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



గ్రామంలో సర్వే నంబర్ 170 లో పేదలకు ఇండ్ల పట్టాలు ఇచ్చి 15 సంవత్సరాలు అవుతున్న నేటికీ పొజిషన్ చూపటం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అర్హులైన పేదలకు ఇండ్ల పట్టాలు ఇవ్వాలని అన్నారు. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇండ్ల స్థలాలు ఇస్తానని హామీ ఇచ్చిన నెలలు గడుస్తున్న నేటికీ అమలు కావటం లేదని విమర్శించారు.వెంటనే పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. లేదంటే ప్రజలను సమీకరణ చేసి ఆందోళన చేస్తామని అన్నారు. ఆత్మకూర్ గ్రామంలో అర్హులైన పేదలకు విచారణ చేసి ఇండ్ల స్థలాలు ఇస్తామని తహసీల్దార్ సరస్వతి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు టీ. భూషణం, ఎన్. మహేష్, ఆర్.పుష్పమ్మ, చంద్రయ్య సాయిబాబు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అంగన్వాడిలో చేర్పించాలి : సూపర్వైజర్ శశికళ

**కొల్చారం, జూన్ 11 (జనం సాక్షి):** తొలి బడి అమ్మ ఒడి... మలి బడి అంగన్వాడి బడి అని కొల్చారం సెక్టార్ ఐసిడిఎస్ సూపర్వైజర్ శశికళ అన్నారు. మెదక్ జిల్లా మండల కేంద్రమైన కొల్చారంలో 4 అంగన్వాడి కేంద్రాల ఆధ్వర్యంలో బుధవారం బడిబాట నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన సమావేశంలో సూపర్వైజర్ శశికళ మాట్లాడుతూ పిల్లలను ప్రైవేటు స్కూలుకు పంపించకుండా అంగన్వాడి కేంద్రంకి పంపించాలని తల్లులతో చెప్పారు. బడిబాట భాగంలో ప్రత్యేకంగా ఎగ్ బిర్యానీ చేసి తల్లులకి, పిల్లలకి భోజనం పెట్టారు. ఈ కార్యక్రమంలో హెల్త్ డిపార్ట్మెంట్, ఐసిడిఎస్, అంగన్వాడి టీచర్లు శివమ్మ, నీరజ, మేఘమాల, స్వరూప లతో పాటు ఆయమ్మలు వర్ణిక, స్వప్న, ప్రమీల పాల్గొన్నారు. గ్రామ సభ్యులు, యూత్ మెంబర్స్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## గురుపీఠం భక్తుల ప్రత్యేక పూజలు

### దత్తాత్రేయ, షిరిడి సాయినాథులకు మూలమంత్రాల హెూమం





**శివ్వంపేట జూన్ 11 జనంసాక్షి:** ఉభయ తెలుగు రాష్ట్రాలలో ఏక్కడ లేని విధంగా మెదక్ జిల్లాలోనే వేదభూమిగా, జ్ఞానభూమిగా విరాజిల్లుతూ ఇటీవల కన్నుల పండుగగా నిర్మాణం జరుపుకొని, వైభవోపేతంగా శ్రీ గురుపీఠంలో ప్రతిష్ట ఉత్సవాలు దేదీప్యమానంగా నిర్వహించారు. శివ్వంపేట మండలం గూడూరు గ్రామ శివారులో పౌర్ణిమా పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ గురుపీఠంలో నెలకొల్పబడిన దత్తాత్రేయ మహాస్వామి, పంచాయతానం, షిరిడి సాయిబాబా దేవాలయాల్లో బుధవారం ఉదయం ఆరున్నర గంటలకు విఘ్నేశ్వరుడి పూజ, 7.30 గంటలకు శ్రీ దత్తాత్రేయ మహాస్వామి, శ్రీ షిరిడి సాయిబాబా దేవతా మూర్తులకు మహాపూజా అభిషేకాలు, అష్టోత్తర అర్చనలు, ఆ తర్వాత శ్రీగురుపీఠం ప్రాంగణంలో గురుపీఠం చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ జిన్నారం పెద్దగౌని శివకుమార్ గౌడ్ పర్యవేక్షణలో దత్తాత్రేయ మూలమంత్రం, సాయిబాబా మూలమంత్రాలతో హెూమాన్ని అర్చకులు ఘనంగా నిర్వహించారు. మధ్యాహ్నం హారతి తర్వాత కీ.శే. జిన్నారం పెద్ద గౌని అంజమ్మ లింగాగౌడ్ దంపతుల జ్ఞాపకార్ధంగా తరలివచ్చిన భక్త జనాలకు ట్రస్ట్ చైర్మన్ జిన్నారం పెద్దగోని శివ కుమార్ గౌడ్ రమాదేవి దంపతులు అన్నదానం చేశారు. అంతకుముందు శివకుమార్ గౌడ్ శివంపేటలోని భగలాముఖి మాతను దర్శించుకొని శక్తిఫిఠంలో ప్రత్యేక పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ గురుపీఠం చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు రమాదేవి, జిన్నారం శ్రీనివాస్ గౌడ్, రాజం భిక్షపతి యాదవ్, నోముల హనుమంతు, నాయకులు పబ్బా రమేష్ గుప్తా, బల్కంపేట భాస్కర్, గొల్ల యాదగిరి దంపతులు, అర్చకులు వంశీకృష్ణ, గట్టు శ్రీనివాసా చారి, సిబ్బంది రాజేందర్ రెడ్డి, సత్యనారాయణ గౌడ్ లతోపాటు వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి భక్తుల సహకారం స్ఫూర్తిదాయకం

- ఆలయ కమిటీ అధ్యక్షుడు రమేష్ గౌడ్



**మాగనూర్(జనం సాక్షి):** మా గనూర్ శ్రీ లక్ష్మి నరసింహ స్వామీ ఆలయ అభివృద్ధికి భక్తులు చేస్తున్న సహకారం స్ఫూర్తిదాయకమని ఆలయ కమిటీ అధ్యక్షుడు రమేష్ గౌడ్ అన్నారు. బుధవారం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో మక్తల్ (పంచలింగాల) కు చెందిన భక్తులు బిలకంటి శ్రీనివాస్ బిలకంటి శ్రీలత, ఉజ్జల్లి గ్రామానికి చెందిన యశోదమ్మ భక్తిపూర్వకంగా స్వామివారికి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారని తెలిపారు. నూతన కళ్యాణమంటప నిర్మాణంలో కరెంటు వైరింగ్ కోసం బిలకంటి శ్రీలత శ్రీనివాస్ దంపతులులితమ వంతుగా రూ. 25 వేల ఆర్థిక సహాయా న్ని'ప్రకటించడం నిజంగా అభినందనీయం అన్నారు. ఈ విధమైన సహకారం ఆలయ అభివృద్ధికి దోహదపడు తుందనీ అన్నారు. భక్తుల భాగస్వామ్యం ద్వారా దేవస్థానం మరింత శ్రద్ధగల భక్తులకు సేవలందించగలదని మేము విశ్వసిస్తున్నమని అన్నారు.వీరి సేవా భావానికి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ కమిటీ తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నమని తెలిపారు,

## ఉపాధ్యాయులకు ఉచిత వైద్య పరీక్షలు

- జిల్లా వైద్య ఆరోగ్య అధికారి (ఇంచార్జి) డా. రామచంద్ర రావు



**వనపర్తి బ్యూరో జూన్ 11 జనంసాక్షి**

జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచనల మేరకు జిల్లాలోని ఉపాధ్యాయులకు ఉచిత వైద్య ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి (ఇంచార్జి) డా. రామచంద్ర రావు అన్నారు.బుధవారం ఐ డి ఓ సి సమావేశ మందిరంలో జిల్లా విద్యా, వైద్యశాఖల ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు ఉచిత వైద్య పరీక్ష శిబిరాన్ని నిర్వహించారు. వ్యాధులపై డాక్టర్ రామచంద్ర రావు అవగాహన కల్పించారు. జిల్లా విద్యా శాఖ అధికారి మహమ్మద్ అబ్దుల్ గని, మెడికల్ ఆఫీసర్లు, ఉపాధ్యాయులు తదితరలు పాల్గొన్నారు.

## స్పీడ్ బ్రేకర్ వేయించిన శివన్న సైన్యం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):** నారాయణపేటపట్టణంలోని 24వ వార్డు వార్డులో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని కోరిన వెంటనే శివన్న సైన్యం టీం సభ్యులు వెంటనే స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు చేయడం జరిగింది. శివన్న సైన్యంలోని సభ్యులు శివకుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, ప్రజల సౌకర్యా ర్థం వెంటనే స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసేలా చూడాలని నారాయణపేట మున్సిపల్ కమిషన్ కి ఫోన్ ద్వారా చెప్పడంతో స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు వేగంగా పూర్తైంది. ప్రజలకు ఏ కష్టం వచ్చినా క్షణాల్లో పరిష్కరించాలని నారాయణపేట శాసనస భ్యురాలు డా. పర్ణికారెడ్డి ఇచ్చిన ఆదేశాల మేరకు సమస్యలు త్వరితగతిని పరిష్కారం అవుతుండటం సంతోషకరమని పేర్కొన్నారు. తమ సమస్యను తీర్చిన శివన్న సైన్యం సభ్యులు శ్మనోజ్‌ను వార్డు సభ్యులు శాలువాతో సన్మానించడంతో పాటు వారికి కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో ఎలాంటి సమస్య ఉన్నా ప్రజా పాలనలో ప్రతిదీ పరిష్కరించే విధంగా ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి,కుంభం శివకుమార్ రెడ్డి కృషి చేస్తారని ఈ సందర్భంగా శివన్న సైన్యం టీం సభ్యులు కురువ మనోజ్ వార్డు పెద్దలకు భరోసా ఇచ్చారు. పరిష్కరించిన పురపాలక కమిషనర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జరంగ్ రాము, హస్నోదిన్, కాశీం, మాజీ కౌన్సిలర్ తకిచాంద్ పాల్గొన్నారు.

## మహిళలకు ఉచిత న్యాయ సేవలు

### జిల్లా న్యాయ సేవఅధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి వి.రజని




**వనపర్తి బ్యూరో, జూన్ 11 జనంసాక్షి .:** మహిళలకు ఉచిత న్యాయ సేవలు ఉన్నాయని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ జిల్లా కార్యదర్శి, సీనియర్ న్యాయ మూర్తి వి రజని అన్నారు. బుధవారం వనపర్తి జిల్లాలోని శ్రీరంగాపురం మండల కేంద్రంలో మహిళా మండల సమైక్య సభ్యులకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యి మాట్లాడారు. పలు చట్టాలపై అవగాహన కల్పించారు. ఉచిత న్యాయ సలహాల కొరకు 15100 టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించవచ్చు అని తెలియజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ జి ఉత్తరయ్య అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ శ్రీదేవి, అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీనివాసులు మండల అధ్యక్షురాలు మల్లీశ్వరి పారా లీగల్ వాలంటీర్ కల్పన పాల్గొన్నారు.

# భూభారతి సదస్సులను ఉపయోగించుకోవాలి

- జిల్లా కలెక్టర్ సంతోష్



**గద్వాల నడిగడ్డ, జూన్ 11 (జనం సాక్షి)**
భూ భారతి సదస్సులు భూ సమస్యల పరిష్కారానికి ఉపయోగకరమని,ప్రజలు పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు. బుధవారం ఉండవెల్లి మండలం పుల్లూరు గ్రామంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులో పాల్గొనారు. ఈ సందర్భంగా రైతుల భూ సమస్యల వివరాలు అడిగి తెలుసుకున్న కలెక్టర్,వాటి పరిష్కారానికి తగిన సూచనలు చేశారు. అర్జీలు సమర్పించేందుకు వచ్చే రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని ఆదేశించారు. గ్రామాల్లో నిర్వహిస్తున్న భూ భారతి సదస్సులను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ,ఆర్డీఓ అలివేలు,తహసీల్దార్ ప్రభాకర్, రెవిన్యూ సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారం కోసమే సదస్సులు

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





**శివ్వంపేట, జూన్ 11 జనంసాక్షి:**
భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి - 2025 రెవిన్యూ చట్టాన్ని తీసుకురావడం జరిగిందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. మండల పరిధిలోని రత్నాపూర్ గ్రామంలో జరుగుతున్న భూభారతి రెవెన్యూ సదస్సును బుధ వారం ఆయన నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డితో కలిసి ఆకస్మికంగా సందర్శించి, రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్ కమలాద్రి, రెవెన్యూ సిబ్బంది, మాజీ సర్పంచులు కుమ్మరి శంకర్, బొగ్గుల యాదమ్మ యాదగిరి, నాయకులు వేమారెడ్డి, అశోక్ గుప్తా రైతులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

- అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జి. వెంకటేశ్వర్లు



**వనపర్తి బ్యూరో జూన్ 11 జనంసాక్షి**
వనపర్తి జిల్లా, ఏదుల మండలంలోని రేకులపల్లి గ్రామంలో జరుగుతున్న రెవెన్యూ సదస్సును అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జి. వెంకటేశ్వర్లు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షెడ్యూలు ప్రకారం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, భూ సమస్యలను సత్వరమే పరిష్కరించుకోవాలని సూచించారు.భూ సమస్యలు ఏమున్నా నిర్ణీత ప్రొఫార్మాలో పూరించి అధికారులకు ఇవ్వాలని సూచించారు. అధికారులు దరఖాస్తులను పరిశీలించి సమస్యలు పరిష్కరిస్తారని తెలియజేశారు. వచ్చిన దరఖాస్తులను ఆన్‌లైన్ డేటా ఎంట్రీని ఎప్పటికప్పుడు చేయాలనీ ఆదేశించారు. అంతేకాకుండా, నోటీసులు సకాలంలో అందజేసి, గడువులోగా అన్ని సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ముఖ్యంగా, రైతులకు దరఖాస్తులు నింపడంలో సూచనలు ఇవ్వాలి అని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

# రైతు భరోసా జమ చేయాలి : సిపిఎం

**వీపనగండ్ల జూన్ 12 (జనం సాక్షి)**
రైతు భరోసా నగదును వెంటనే రైతుల ఖాతాలో జమ చేయాలి అని సిపిఎం మండల కార్యదర్శి డి బాల్ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం వీపనగండ్ల మండల కేంద్రంలోని నరసింహ భవన్‌లో సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశం మండ్ల కృష్ణయ్య అధ్యక్షతన నిర్వహించారు. కమిటీ సమావేశం సందర్భంగా డి.బాల్ రెడ్డి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఈ మధ్యకాలంలో ఎంఎస్పి రేట్లు ప్రకటించడం జరిగిందని, స్వామినాథన్ కమిషన్ సిఫారసులను పరిగణంలో తీసుకోకుండా ఎమ్మెస్పి రేట్లను ప్రకటించడంతో రైతులు నష్టపోవడం జరుగుతుందన్నారు. తక్షణమే స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయాలని



డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వానాకాలం ప్రారంభమైనందున తక్షణమే పంటలు పెట్టుబడికై రైతు భరోసా డబ్బులను రైతుల ఖాతాలో జమ చేయాలని అన్నారు. రుణమాఫీ కానీ రైతులు చాలా మంది ఉన్నారని, వారికి వెంటనే రుణమాఫీ చేసి తక్షణమే కొత్త రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జూరాల,కేఎల్ఐ కింద ఉన్న లింకు కాలువలను మరమ్మతు చేసి నీటి వృధాను అరికట్టాలన్నారు. సింగోటం గోపాల్ దీన్నె లింక్ కెనాల్ ను వెంటనే పూర్తి చేయాలని, ఇచ్చిన హామీలను అమలు చేయని పక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. జిల్లా కమిటీ సభ్యులు మండ్ల కృష్ణయ్య,మహబూబ్ పాషా,మండల నాయకులు రవి ప్రసాద్,ఖాజా హుస్సేన్,వి కృష్ణయ్య,బాల గౌడ్,నిరంజన్ నాగరాజు,ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల హక్కుల సాధనకు ఉద్యమిద్దాం

- టియుసిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. సూర్యం
- వనపర్తిలో ఘనంగా టియుసిఐ జిల్లా మహాసభలు జయప్రదం

**అమరచింత, జూన్ 11, జనం సాక్షి**
కార్మికుల హక్కుల సాధనకు ఉద్యమిద్దాం నశ్రీతీ బుధవారం సిపిఐఎంఎల్ మాస్ లైన్ పార్టీ కార్యాలయం ఆవరణలో టియుసిఐ వనపర్తి జిల్లా మహాసభలు జరిగినాయి. ఈ సభలలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి సూర్యం పాల్గొన్నారు. మహాసభలను ఉద్దేశించి కే. సూర్యం మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా విభజించి కార్మికుల హక్కులను కాలరాస్తోందన్నారు. ఆదాని అంబానీ లాంటి పెట్టుబడుదారులకు ఈ ప్రభుత్వాలు




అండగా ఉంటున్నాయన్నారు. అందుకు కార్మిక వర్గం నాలుగు లేబర్ కోట్లకు వ్యతిరేకంగా కనీస వేతన చట్టాలను అమలు చేయడం కోసం 26వేల జీతాలు అమలు కోసం పిఎఫ్ ఈఎస్ఐ అమలు కోసం సామాజిక భద్రత కోసం కార్మిక రాజ్య స్థాపన కోసం కార్మిక వర్గం కంకణ భక్తులు కావాలని పాలకుల కుట్రలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని కార్మికులు వారి హక్కుల కోసం పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ప్రేమ రత్నం కురుమన్న జిలాని రామచందర్ జి మసలమాని అరుణోదయ కామ్రేడ్స్ సత్యనారాయణ విజయ్ గౌస్ మహమూద్ జిలాని తదితరులు తమ ఆటపాటలతో కార్మికుల్ని ఆనందపరిచారు. మక్తల్ టి యు సి ఐ జిల్లా అధ్యక్షులు అరుణ్ కుమార్ అధ్యక్షత వహించారు. సిపిఐఎంఎల్ మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి హనుమంతు, టియుసిఐ జిల్లా కార్యదర్శి ప్రసాద్ నాయకులు రాజు సామేలు గణేషు కూర్మయ్య రాజన్న తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ మహాసభలలో గ్రామపంచాయతీ వర్కర్స్ భావన నిర్మాణ కార్మికులు కేజీబీ వర్కర్స్ మిషన్ భగీరథ వర్కర్స్ మధ్యాహ్న భోజన వర్కర్స్ మున్సిపాలిటీ వర్కర్స్ బీడీ కార్మికులు రైస్ మిల్ కార్మికులు అనేక రంగాల కార్మికులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయులు అంకిత భావంతో విద్యా బోధన చేయాలి

విద్యార్థుల భవితవ్యం ఉపాధ్యాయుల చేతుల్లో ఉంటుంది

జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి బ్యూరో జూన్11 జనంసాక్షి**
విద్యార్థుల భవితవ్యం ఉపాధ్యుల చేతుల్లో ఉంటుందని, ఉపాధ్యాయులు అంకిత భావంతో పాఠాలు చెప్పి వారి భవితవ్యాన్ని ఉజ్వలం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం నుండి పాఠశాలలు పునఃప్రారంభం అవుతున్న నేపథ్యంలో బుధవారం మధ్యాహ్నం ఐ.డి.ఒ.సి. సమావేశ మందిరంలో మండల విద్యా అధికారులు, మ్యాథమటిక్స్ ఉపాధ్యాయులు, క్లస్టర్ హెడ్మాస్టర్లతో కలెక్టర్ సమావేశం ఏర్పాటు చేసి దిశా నిర్దేశం చేశారు. గత సంవత్సరం 10వ తరగతి ఉత్తీర్ణతలు రెండు శాతం మెరుగు పరుచుకొని 89 శాతం శాతం ఉత్తీర్ణత సాధించడం జరిగిందని కానీ రాష్ట్రవ్యాప్తంగా చూస్తే రెండు స్థానాలు పడిపోయి చివరి నుంచి నాలుగో స్థానంలో వనపర్తి జిల్లా నిలబడిందని తెలిపారు. వెనుకబడిన విద్యార్థులను గుర్తించి గంట ప్రత్యేక తరగతులు నిర్వహించాల్సిందిగా ఆదేశించారు. అనంతరం ప్రపంచ బాల కార్మికుల వ్యతిరేక దినోత్సవం గోడ పత్రికను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి మహమ్మద్ అబ్దుల్ గని, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ స్కూల్ ఎగ్జామ్స్ గణేష్, ఎంఈఓ లు మ్యాథమెటిక్స్ ఫోరం టీచర్లు, క్లస్టర్ హెడ్మాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# దళితులపై దాడులను అరికట్టాలి

- కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి రాధాకృష్ణ

**వీపనగండ్ల, జూన్ 11 (జనం సాక్షి) :** దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని, అదేవిధంగా దళితులపై జరుగుతున్న దాడులకు బాధితులు కేసు పెడితే కౌంటర్ కేసులు పెట్టకుండా నిరోధించాలని జిల్లా కెవిపిఎస్ ప్రధాన కార్యదర్శి డి. రాధాకృష్ణ ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దళితులపై దాడి చేసే నిందితులకు స్టేషన్ బెయిల్ రద్దు చేయాలని అన్నారు. జిల్లా మానిటరింగ్ కమిటీలో కాళ్లు ముగిసి రెండు సంవత్సరాలు అవుతున్న నూతన కమిటీని ఏర్పాటు చేయలేదని వెంటనే నూతన కమిటీ ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రభుత్వం చేపడుతున్న ఇందిరమ్మ ఇల్లు, రాజు శివ వికాసం పథకాలలో ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్ పద్ధతి పాటించాలని, రాజు యువ వికాసం 11 లో సిబిల్ స్కోర్ నిబంధన లేకుండా పథకాన్ని అమలు చేయాలని అన్నారు. ఇటీవల మదనాపురం చెరువుల్లో ప్రమాదవశాత్తు కొట్టుకుపోయి చనిపోయిన దళిత కుటుంబాలకు నష్టపరిహారం ప్రభుత్వం తక్షణమే అమలు చేసే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా నాయకులు వెంకట్రాములు, శివ, రాజు తదితరులు పాల్గొన్నారు.





## కేసీఆర్‌కు మద్దతుగా బిఆర్కే భవన్‌కు బిఆర్ఎస్ నేతలు

**నంగునూరు, జూన్ 11, (జనం సాక్షి) :** కేసిఆర్‌కు మద్దతు తెలిపేందుకు నంగునూరు మండల బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు బీఆర్కే భవన్ వద్దకు భారీ సంఖ్యలో తరలివచ్చారు. కేసీఆర్‌కు మద్దతుగా జై కేసీఆర్.. జై తెలంగాణ అని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శ్రీకాంత్ రెడ్డి మాజీ మార్కెట్ చైర్మెన్ సోమిరెడ్డి సారయ్య సొసైటి చైర్మన్లు రమేష్ గౌడ్ మహిపాల్ రెడ్డి లింగం గౌడ్ కిష్టారేడ్డి పురేందర్ వేణుగోపాల్ చారి బిఆర్ఎస్ యువజన విభాగం నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చెత్త ట్రాక్టర్ల తాళం చెవులను ఎంపీడీవోకు అందజేత

**చిన్న శంకరంపేట జూన్ 11 (జనం సాక్షి)**



మండలం లోని గ్రామపంచాయతీ కార్యదర్శులు " గత 16 నెలల నుండి గ్రామపంచాయతీలకు కేంద్రం నుండి, రాష్ట్ర నుండి నిధులు రావడంలేదని, సాధారణ నిధులపై ఎస్‌టీఓ నందు ఫ్రీజింగ్ ఉండడం వలన బిల్లులు రావడంలేదని, గ్రామ పంచాయతీల నిర్వహణ కోసం ప్రతి కార్యదర్శి సుమారుగ 4 నుండి 8 లక్షల వరకు అప్పులు తెచ్చి గ్రామాలను నిర్వహించినప్పటికీ నేటికీ బిల్లులు రాక మనోవేదన గురై రేపటి నుండి గ్రామపంచాయతీలో ట్రాక్టర్ల నిర్వహణ నిలిపివేస్తూ ఇకపై పైసలతో కూడుకున్న పనులను చేయలేమని, చెత్త ట్రాక్టర్ల తాళంచెవులను ఎంపీడీవోకు అందజేశారు. గ్రామపంచాయతీలలో మున్సిపాలిటీలలో అవలంబిస్తున్న సాధారణ నిధుల నిర్వహణ విధానాన్ని అమలు చేయాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు.

## మానవత్వాన్ని చాటుకున్న స్నేహితులు

**నంగునూరు, జూన్ 11 (జనం సాక్షి) :** సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం



అంక్షాపూర్ గ్రామానికి చెందిన తాళ్ళపల్లి భుమయ్య గౌడ్ అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయనకు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. నంగునూరు మండలం నర్మెట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1995-1996 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన తోటి స్నేహితులు బుధవారం రూ.20,000 సేకరించి ఆర్థిక సహాయాన్ని భూమయ్య కుటుంబానికి బుధవారం అందజేసారు. భవిష్యత్‌లో కూడా అండగా ఉంటామని వారు భరోసాను కల్పించడంతో బాధితుడి కుటుంబానికి ఎంతో మనోధైర్యాన్ని ఇచ్చింది. ఈ కార్యక్రమంలో భూమయ్య గౌడ్ చిన్ననాటి మిత్రులు నాగరాజు, సంతోష్, మంజుల బోంగోని శ్రీశైలం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆకునూర్‌లో బడిబాట

**చేర్యాల జూన్ 11 (జనంసాక్షి) :** ఆకునూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు గ్రామంలో బడిబాట చేపట్టారు. ఉపాధ్యాయులు సమ్మయ్య, ప్రేమ్ కుమార్, రాజయ్య, సరోజినీ దేవి లు మాట్లాడుతూ విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి వారి భవిష్యత్తుకు బాటలు వేయాలని కోరారు.










# ఘనంగా ఏరువాక పౌర్ణమి

**మద్దూరు జూన్ 11 (జనం సాక్షి)**
మద్దూరు మున్సిపాలిటీ కేంద్రంలో బుధవారం రోజు ఏరువాక పున్నమిని రైతులు ఘనంగా జరుపుకున్నారు. తొలకరి జల్లుల ఆగమనంతో రైతులు ఆనందోత్సాహాల మధ్య అరకదున్నడంతో పొలం పనులు మొదలు పెడతారు. ఏరువాక అంటే వ్యవసాయం మొదలుపెట్టడం దున్నడానికి ప్రారంభం అని అర్థం. రైతులు ఏరువాక పున్నమిని పండుగలా జరుపుకుంటారు ఆరోజు ఎద్దులను కడిగి చక్కగా అలంకరించి, పరిగెత్తిస్తూ వాటి వెనక యువకులు పరుగులు తీస్తారు. చివరగా ఎడ్లతో ఏరువాకతాడు తెంపి కొబ్బరిని యువకులు చేజిక్కించుకుంటారు. ఈ సంబరాలను గ్రామ ప్రజలు యువకులు ఆనందోత్సహాల మధ్య జరుపుకున్నారు. కొబ్బరి చేజిక్కించుకున్న యువకులను శాలువా కప్పి గ్రామ ప్రజలు సన్మానించారు.

**మాగనూర్ లోఘనంగా ఏరువాక ఉత్సవాలు**

**మాగనూర్ (జనం సాక్షి):** మాగనూర్ మండల కేంద్రంలో బుధవారం రైతులు ఘనంగా ఏరువాక పండుగ ఉత్సవాలు జరుపుకున్నారు. ఎద్దులను విశేష అలంకరణ చేసి ఊరేగిస్తూ ఆంజనేయ దేవాలయం వరకు చేరుకున్నారు.ఎద్దుల పరిగెత్తు పోటీలు నిర్వహించారు. అనంతర ఏరువాక తాడు తెంచి కొబ్బర ఆకులు శుభ సూచకంగా రైతులు ఇళ్లకువతిసుకెల్లారు. వేడుకల్లో లక్ష్మి నరస ింహ స్వామీ ఆలయ కమిటీ అధ్యక్షులు రమేష్ గౌడ్ కోశాధికారి కృష్ణయ్య రైతులు బులిమేని తిప్పన దండు నర్సింలు బింగి తాయప్ప దండు ఆంజనేయులు పసుల నర్సింలు బింగి అంజప్ప తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

**కన్నుల పండుగగా శ్రీతిమ్మప్ప స్వామి కళ్యాణం**

**మల్దకల్ జూన్11(జనంసాక్షి)** అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు ఆదిశీలా వాసుడు మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఏరువాక పౌర్ణమి సందర్భంగా బుధవారం శ్రీ తిమ్మప్ప స్వామి కళ్యాణాన్ని కనుల పండుగగా నిర్వహించారు.ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాదరావు,ఈవో సత్య చంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఊరేగింపుగా విగ్రహాలను కళ్యాణమండపంలో ఉంచి కళ్యాణాన్ని వేదమంత్రాలతో అనేకమంది భక్తుల మధ్య నిర్వహించారు. ఈ పౌర్ణమికి ముగ్గురు భక్తులు గద్వాల అక్కల రమాదేవి కుటుంబ సభ్యులు, సింగిల్ విండో చైర్మన్ శేషంపల్లి తిమ్మారెడ్డి, తిమ్మాపూర్ వాస్తవ్యులు బలిజ నాగరాజు స్వామివారి కళ్యాణం జరిపించారు. అనంతరం దేవాలయం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మాజీ కౌన్సిలర్ భీమ్సేన్ రావు, చంద్రశేఖర రావు,రమేష్ ఆచారి,మధుసూదనాచారి రవి తదితరులు పాల్గొన్నారు. సాయంత్రం ఏరువాక పౌర్ణమి సందర్భంగా ఎద్దుల పరుగు నిర్వహించి తోరణం తెంచే కార్యక్రమం నిర్వహించారు. రాత్రి ఉత్సవ విగ్రహాలతో రథోత్సవాన్ని నిర్వహించారు.

**శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో పౌర్ణమి ప్రత్యేక మహోత్సవాలు**

**మాగనూర్ జూన్ 11 (జనం సాక్షి):** మాగనూర్ మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మి నరసింహ స్వామీ దేవాలయంలో పౌర్ణమి ప్రత్యేక పూజలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా స్వామి వారికి పవిత్ర అభిషేక కార్యక్రమం మక్తల్ పట్టణానికి చెందిన బిలకంటి శ్రీలత శ్రీనివాస్ మరియు గవినోల యశోదమ్మ లు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ ఉత్సవాలలో వేద పండితుడు కిష్టా చారి ఆలయ పూజారి ప్రభు ఆలయ కమిటీ అధ్యక్షులు రమేష్ గౌడ్ కోశాధికారి కృష్ణయ్య గ్రామ పెద్దలు ముష్టి లక్ష్మన్న చక్రపాణి రెడ్డి కమ్మరి దేవేంద్రప్ప సాకలి లింగప్ప సురేష్ భక్తులు అశేషంగా పాల్గొన్నారు.

**అన్నదాతల ఆట పాటలతో సంబురంగా ఏరువాక పౌర్ణమి**

**న్యాల్ కల్, జూన్ 11, (జనం సాక్షి) :**
వర్షాలు విరివిగా కురవాలని, పంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలు సుఖ సంతోషాలతో జీవనం కొనసాగించాలని కోరుతూ.. మండలంలోని అన్నదాతలు వర్ణ దేవుని వేడుకున్నారు. బుధవారం ఏరువాక పౌర్ణమి శుభ సందర్భంగా రైతులు, కౌలు రైతులు గ్రామ దేవతలకు ప్రత్యేకంగా దర్శించుకుని ఆట పాటలతో సందడి చేశారు. మండల కేంద్రమైన న్యాల్ కల్, మండలంలోని మల్గి, రేజింతల్, రత్నాపూర్, రాఘవాపూర్, హదునూర్, డప్పూర్, అత్నూర్, ముంగీ, టేకూర్, మామిడిగి, వసంతపూర్, మెటల్ కుంట, గుంజేటి, వడ్డీ, హుసెల్లి, గణేష్ పూర్, తదితర గ్రామాల్లో పండగను ఘనంగా జరుపుకున్నారు. పశు సంపద, వ్యవసాయ పరికరాలు, వ్యవసాయ యంత్రాలకు ప్రత్యేక పూజలు చేశారు. కోడెదూడలు, ఎద్దులను, గోమాతలకు ప్రత్యేకంగా అలంకరించి ఆలయాల చుట్టూ ప్రదక్షిణలు చేశారు. పంట పొలాల్లో భూమాతకు ప్రత్యేక పూజలు చేశారు. బండ్లు, ట్రాక్టర్లను సుందరంగా ముస్తాబు చేసి గ్రామంలోని ప్రధాన ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. మండలంలోని మల్గి









గ్రామంలో శ్రీ హనుమాన్ దేవాలయం నుండి గ్రామ శివారులోని ఇస్మాల్ ఖాద్రి దర్గా వరకు ఎడ్లబండ్లతో ప్రదక్షిణలు చేశారు. కార్యక్రమంలో భక్తులు, రైతులు, జడ్గొండ మారుతి, శివానంద శ్రీపతి, రాజు, సిద్ధారెడ్డి, మారుతి, విట్టల్, బసవరాజ్, ప్రతాపరెడ్డి, జైపాల్ రెడ్డి, నరసింహారెడ్డి, శాంతు, ధనరాజ్, జలంధర్, మహేష్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

**ఘనంగా ఏరు వాక పౌర్ణమి**

**అల్లాదుర్గం జూన్ 11 (జనంసాక్షి)**
అల్లాదుర్గం మండలం లోని ఆయా గ్రామాల్లో రైతులు ఆనందోత్సాహాల మధ్య ఏరువాక పౌర్ణమి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించుకున్నారు. పొలం పనులు ప్రారంభమయ్యే పండుగ ఏరువాక పౌర్ణమిని పురస్కరించుకొని గ్రామాల్లో ఎడ్లను రంగులతో అలంకరించి బాజా భజంత్రీలతో ఊరేగింపు నిర్వహించి వర్షాలు బాగా కురిసి పంటలు బాగా పండి రైతులంతా ఆనందంగా ఉండాలని కోరుతూ ఏరువాక పౌర్ణమి వేడుకలను జరుపుకున్నారు.




## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**చేర్యాల, జూన్ 11 (జనంసాక్షి) :**
చేర్యాల మండలంలోని జడ్పిహెచ్ఎస్ కడవేరుగు పాఠశాలలో 2000-2001 పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం బుధవారం వైభవంగా నిర్వహించారు. చదువు నేర్పిన ఉపాధ్యాయులను పూల దండలతో ఘనంగా సత్కరించారు. నాటి జ్ఞాపకాలను గుర్తు తెచ్చుకొని సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఇటీవల చనిపోయిన పూర్వ విద్యార్థులు కత్తుల రజిత, గుర్రం వెంకటలక్ష్మి, జనార్ధన్, పూర్వ ఉపాధ్యాయులు ఈశ్వరయ్య, మార్కండేయ, ఓజలు మరణించగా వారి పట్ల రెండు నిమిషాలు మౌనం పాటించి, పూర్వ విద్యార్థులు కన్నీటి పర్యంతమయ్యారు. పూర్వ విద్యార్థులు కలుసుకొని వారి అనుభవాలను పంచుకున్నారు. అనంతరం నాటి పూర్వ ఉపాధ్యా యులు మాట్లాడారు. ఒకరికొకరు ఆత్మీయంగా పలకరించుకొని బాగోగులు పంచుకున్నారు. పూర్వ విద్యార్థి రంగు రాజమల్లు గౌడ్ మాట్లాడుతూ.. 25 సంవత్సరాల తర్వాత అందర్నీ కలవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, పూర్వ ఉపాధ్యాయులు పి. రామచంద్రం, కే.యాదవ రెడ్డి, కే.నారాయణ రెడ్డి, డి.ఆయిల్ రెడ్డి, సిహెచ్ సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# జోగులాంబ దేవస్థానాన్ని పునః వైభవంతో తీర్చిదిద్దాలి

## దేవాదాయ శాఖ ప్రధాన కార్యదర్శి శైలజ రామయ్యర్



**గద్వాల నడిగడ్డ, జూన్ 11 (జనం సాక్షి)**
శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవస్థానాన్ని పునః వైభవంతో తీర్చిదిద్దేందుకు అన్ని విభాగాల్లో సమగ్ర అభివృద్ధి చేపట్టాలని దేవాదాయ శాఖ ప్రధాన కార్యదర్శి శైలజ రామయ్యర్ అధికారులను ఆదేశించారు. బుధవారం అలంపూర్ ప్రసాద్ పథకం బిల్డింగ్ లోని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అధ్యక్షతన జోగులాంబ దేవస్థానం అభివృద్ధి కొరకు రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి.చిన్నారెడ్డి, అభివృద్ధి కమిటీ సభ్యులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించి, శాఖల వారీగా చర్యాచరణ ప్రణాళికలు,అభివృద్ధి కార్యక్రమాలు,ఖర్చు అంచనాలపై సమగ్రమైన చర్చ జరిపారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ ప్రధాన కార్యదర్శి శైలజ రామయ్యర్ మాట్లాడుతూ అలంపూర్ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవస్థానం 5వ శక్తిపీఠంగా ప్రత్యేక ఆధ్యాత్మికంగా అత్యున్నత స్థానం కలిగి ఉందని, ఈ పవిత్ర క్షేత్రాన్ని పునర్వైభవంతో అభివృద్ధి చేయడం అత్యవసరమని భావించి, ప్రభుత్వం ఇందుకోసం సమగ్ర మాస్టర్ ప్లాన్‌ను రూపొందించిందని ఆమె పేర్కొన్నారు. ఈ అభివృద్ధి ప్రణాళికలో తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి పాత్ర అత్యంత కీలకమైందని అన్నారు. ఈ క్రమంలో,ప్రణాళిక అమలుపై ఇప్పటికే జిల్లా కలెక్టర్ మూడు సమీక్షా సమావేశాలు నిర్వహించి, అవసరమైన చర్యలను ప్రారంభించారని తెలిపారు. అలంపూర్ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్‌ను ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి కి సమర్పించి తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రభుత్వానికి నిధుల కొరత లేనందున, అభివృద్ధి వేగంగా చేయవచ్చని తెలిపారు.మాస్టర్ ప్లాన్‌లోని పనులకు దాతలు ముందుకు వస్తారని తెలిపారు. ఇతిహాస పరంగా విలువైన ఆలయ నిర్మాణాల పరిరక్షణ, పునరుద్ధరణ కోసం ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా పూర్తి స్థాయి సహకారం అందించనున్నదని తెలిపారు. ఆలయ ప్రాంగణంలోని మ్యూజియాన్ని ఆధునీకరించడంలో కూడా తగిన చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. అన్నదాన సత్రంను వారం లోపల ప్రారంభించాలని ఈ.ఓకు ఆదేశించారు. 2028లో జరగనున్న కృష్ణా నది పుష్కరాల నాటికి పూర్తి స్థాయిలో అమలులోకి తీసుకురావాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఆమె పేర్కొన్నారు. అభివృద్ధికి సంబంధించి అన్ని పనులు సకాలంలో పూర్తయ్యేలా పక్కా ప్రణాళికతో ముందుకు సాగాలని అన్నారు. అమ్మవారితో ప్రతి ఒక్కరికీ ఉన్న భక్తి సంబంధం ఈ ప్రణాళిక విజయానికి మార్గదర్శ కమవుతుందని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు. ఆలయ ప్రాముఖ్యతను ప్రతిబింబించే విధంగా,ఇది ఆధ్యాత్మికతతో పాటు చారిత్రకంగా కూడా విస్తృతంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని ఆమె స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి. చిన్నారెడ్డి మాట్లాడుతూ అలంపూర్ శక్తిపీఠంగా గొప్ప ఆధ్యాత్మిక, చారిత్రక ప్రాధాన్యం కలిగిన ప్రాంతమని, ఇక్కడి జోగులాంబ దేవస్థానాన్ని దేశానికే ఆదర్శంగా అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు.ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ప్రసిద్ధి చెందిన జోగులాంబ ఆలయానికి పూర్తిస్థాయిలో అభివృద్ధి అవసరమని తెలిపారు. ఈ ప్రణాళికకు జిల్లా కలెక్టర్ ఇప్పటికే మూడు సమీక్ష సమావేశాలు నిర్వహించారని తెలిపారు. జోగులాంబ ఆలయం జాతీయ రహదారి పరిధిలో ఉండటంతో, గద్వాల నుంచి ఆలంపూర్ వరకు రోడ్‌సైడ్‌లో ఆర్చులు, అవెన్యూవ్ ప్లాంటేషన్, సైన్‌బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. జడ్చర్ల నుంచి ఆలయానికి వచ్చే మార్గంలో ఈ సూచికల ఏర్పాటుతో భక్తులకు స్పష్టమైన దిశానిర్దేశం కలుగుతుందన్నారు. ఆలయం వద్ద శుభ్రమైన వాతావరణం, బస్ స్టాండ్, సౌకర్యవంతమైన గదులు,శుద్ధమైన ఆహారం,పార్కింగ్ ఏర్పాట్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.అలంపూర్ రైల్వే స్టేషన్ ఆధునీకరణ మంచి సూచనగా భావిస్తున్నట్లు పేర్కొంటూ, ఆ పనులు వచ్చే రెండు మూడు నెలల్లో పూర్తి అయ్యే అవకాశముందని తెలిపారు. ఆలయ నిర్మాణ శైలిని దృష్టిలో ఉంచుకొని అన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలన్నారు.ఈ అభివృద్ధి కార్యక్రమాలకు అవసరమైన నిధులు కేటాయించడంలో ప్రభుత్వం ఎటువంటి వెనుకడుగు వేయదని, అవసరమైనంత మేరకు పూర్తిగా మద్దతు అందించేందుకు సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు.
అలంపూర్ శాసన సభ్యులు విజయుడు అలంపూర్ అభివృద్ధి పనులు వేగంగా పూర్తవ్వాలని, వచ్చే పుష్కరాల నాటికి అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.ఆలయ ప్రాంగణంలో భద్రతా ఏర్పాట్లు తప్పనిసరి అని, భక్తుల సౌకర్యార్థం ప్రసాద్ పథకాన్ని త్వరలో ప్రారంభించాలని అన్నారు.
జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ మాట్లాడుతూ అలంపూర్ అభివృద్ధిపై ఇప్పటివరకు పలుమార్లు సమీక్ష సమావేశాలు నిర్వహిం చామని, అన్ని సంబంధిత శాఖల అధికా రులతో కలిసి ఆలంపూర్ జోగులాంబ దేవ స్థానం, పాపినాశి, సంగమేశ్వర ఆలయాలలో క్షేత్రస్థాయి సందర్శనలు నిర్వహించామని తెలిపారు. ఈ నేపథ్యంలో కమిటీని ఏర్పాటు చేసి, సమగ్ర అభివృద్ధి ప్రణాళికను రూపొందించినట్లు వివరించారు. ఈ సందర్భంగా పిపిటి ప్రజెంటేషన్ ద్వారా ఆలయ అభివృద్ధికై చేపట్టాల్సిన పనులను వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీ నారాయణ,నర్సింగ రావు, ఆలయ కమిటీ చైర్మన్ నాగేశ్వర్ రెడ్డి, అలంపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడప్ప, ఆర్డీవో అలివేలు, ఆర్కిటెక్ట్ సూర్య నారాయణ మూర్తి, టెంపుల్ డిజైనర్ గోవింద హరి,స్థాపతి వాలినాయగం, ఎండోమెంట్స్ అడిషనల్ కమిషనర్ కృష్ణవేణి, రాష్ట్ర టూరిజం శాఖ ఎస్.ఈ సరిత,ఈ.ఓ పురేందర్, ఆర్ అండ్ బి ,పబ్లిక్ హెల్త్ ,మిషన్ భగీరథ, టూరిజం,పునరావస్త, వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత కేంద్ర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చార్జీల పెంపు ఆలోచనను విరమించుకోవాలి : ఏబీవీపీ




**మక్తల్, జూన్ 11 (జనంసాక్షి)**
విద్యార్థుల బస్ పాస్ చార్జీల పెంపు ఆలోచనలను తక్షణమే విరమించుకోవాలని ఏబీవీపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర నాయకులు వినయ్ కుమార్ మాట్లాడుతూ ప్రజా రవాణాలో ప్రయాణిస్తూ చదువుకునే విద్యార్థుల బస్ పాస్ చార్జీలు పెంచడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ఇప్పటికే విద్యార్థుల బస్ పాస్ చార్జీల ధరలు అధికంగా ఉన్నాయని గుర్తు చేశారు. మళ్ళీ చార్జీలను పెంచాలని చూడటం విద్యార్థులను ఇబ్బందులకు గురి చేయడమేనని అభిప్రాయపడ్డారు. మహిళలకు ఉచిత బస్ కారణంగా సరిపడ బస్సులు లేకుండా విద్యార్థులు తమ ప్రాణాలను అర చేతిలో పెట్టుకొని ఫుట్ బోర్డ్ ప్రయాణం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బస్ పాస్ ఛార్జీలు పెంచాలని తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఎబివిపి నాయకులు సందీప్, నవీన్, నాని, నిహాల్ తదితరులు పాల్గొన్నారు.

## బస్సు పాస్ ధరల పెంపు వెనక్కి తీసుకోవాలి



**నాగర్ కర్నూల్ ఆర్సీ, జూన్ 11(జనంసాక్షి):**
పెంచిన విద్యార్థుల బస్ పాస్ ధరలను తగ్గించాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో బుధవారం డిపో సూపర్డెంట్ పిటి. కుమార్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఎబివిపి నాగర్ కర్నూల్ జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థుల బస్ పాస్ చార్జీలను పెంచిన నిర్ణయాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల బస్సు పాస్ ధర 200 శాతం పెంచటం దుర్మార్గమైన చర్య అని, ప్రభుత్వం ఇచ్చిన ఉచిత బస్ హామీ కారణంగా వస్తున్న నష్టాన్ని భర్తీ చెయ్యటానికి విద్యార్థుల మీద భారం మోపుతుందని అన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆర్ట్స్ డిగ్రీ కళాశాల ప్రెసిడెంట్ శివ, శివకుమార్, వెంకటేష్ ఏబీవీపీ నాయకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ధ్యేయంగా ముందుకు





**– ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి**

**బిజినేపల్లి జూన్ 11 జనం సాక్షి:**
ప్రజలకు ఇచ్చిన గ్యారంటీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ, రైతు సంక్షేమం కోసం ప్రజా పాలనతో ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి అన్నారు. పాలెం గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహా హాకా ఫార్మర్స్ సర్వీస్ సెంటర్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం రెండు లక్షల రుణమాఫీ రైతు భరోసా, వరికి బోనస్, అందిస్తూ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడానికి నిరంతరం ప్రయత్నం చేస్తున్నామన్నారు. ప్రజలకు ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేస్తూ ముందుకు సాగుతున్నామని దళిత గిరిజనులు బలహీన వర్గాలు మహిళలు నిరుపేదలందరినీ కూడా ఆదుకోవాలని లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళుతుందని చెప్పారు. రైతాంగానికి సకాలంలో విత్తనాలు ఎరువులు అందిస్తూ పేద రైతుల కళ్ళల్లో వెలుగులు చూడడానికి నిరంతరం ప్రయత్నం చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ప్రొపరేటర్ శివ కుమార్ రాములు, సైదులు, ఈశ్వర్ పరశురాములు అంజి నరేందర్ గౌడ్ శ్రీనివాస్ గౌడ్ శ్రీశైలం జంగయ్య తిరుపతయ్య మల్లికార్జున్ రెడ్డి రాములు నజీర్, పాల్గొన్నారు.

# కార్పొరేట్ కాలేజీ అడ్మిషన్ల ప్రవేశ స్లిప్పులు అందజేత

**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):**
కార్పోరేట్ కళాశాలలలో అడ్మిషన్ కొరకు దరఖాస్తు చేసుకుని మొదటి విడతలో ఎంపికైన విద్యార్థినీ -విద్యార్థులకు అడ్మిషన్ స్లిప్స్ అందజేసిన జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి కజ్జం ఉమాపతి ఒక ప్రకటనలో తెలిపారు మొదటి విడతలో వివిధ కళాశాలలకు ఎంపిక కాగా ఎంపికైన వారికి జిల్లా షెడ్యూ ల్డ్ కులాల అభివృద్ధి శాఖ కార్యాలయంలో అడ్మిషన్ (స్లిప్పులు)ధృవీకరణ పత్రాలు అందజేసినట్లు తెలిపారు. 14 ఎస్సి విద్యార్థులు ఎంపికైనట్లు తెలిపారు. దరఖాస్తు చేసు కున్న విద్యార్థులు దరఖాస్తు పత్రంతో పాటుగా ఒరిజినల్ సర్టిఫికెట్లతో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి కార్యాల యంలో సంప్రదించాలని ఆయన పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ పూజారి నర్సింహులు, కంప్యూటర్ ఆపరేటర్ ఖలీద్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు .

# పాఠశాల పెయింటింగ్ పనులు పూర్తి చేయాలి : డిఇఓ

**బిజినేపల్లి, జూన్ 11 జనం సాక్షి**



బిజినపల్లి కేజీబీవీ పాఠశాలకు వేస్తున్న పెయింటింగ్ పనులను రేపటి ఉదయం లోగా పూర్తి చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ ఆదేశించారు. బుధవారం సాయంత్రం బిజినపల్లి కేజీబీవీని డిఇఓ రమేష్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా డిఇఓ కేజీబీవీకి వేస్తున్న పెయింటింగ్ పనులను పరిశీలించిన అన్ని గదులకు, బయటి వేసే రంగులను రేపటి ఉదయంలోగా పూర్తి చేయాలని సూచించారు. విద్యార్థులకు అవసరమైన ఏర్పాట్లను పర్యవేక్షించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**వనపర్తి బ్యూరో జూన్ 11 జనంసాక్షి**
పెద్దమందడి మండలం చిన్నమందడి గ్రామానికి చెందిన జెనిగే బాలచంద్రుడు బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి బాలచంద్రుడి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పెద్దమందడి మండల మాజీ జెడ్పిటిసి వెంకటస్వామి,



గ్రామ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి దరఖాస్తు పరిష్కారానికి కృషి

- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్




మక్తల్, జూన్ 11 (జనంసాక్షి)
రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పై వచ్చిన ప్రతి దరఖాస్తు పరిష్కారం చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ మక్తల్ మండలం ఖానాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను త్వరగా ఫీల్డ్ విచారణ పూర్తి చేసే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. వచ్చిన దరఖాస్తులలో విచారణ పూర్తయిన వాటిని వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన ప్రతి దరఖాస్తుకు వాటి పూర్తి వివరాలు తీసుకోవాలని, భూ భారతి చట్ట ప్రకారం వాటి పరిష్కారానికి పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ సతీష్ కుమార్,రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

## ఆర్థిక సమస్యలతో యువకుని ఆత్మహత్య

నంగునూరు, జూన్ 11(జనం సాక్షి)
సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం మైసంపల్లి గ్రామానికి చెందిన ఖాతా పరమేశ్వర్ (26)ఆర్థిక ఆర్థిక సమస్యలతో మానసికంగా కృంగిపోయి ఆత్మహత్యకు పాల్పడినట్లు రాజగోపాల పేట ఎస్ఐ ఎం.డి.ఆసిఫ్ తెలిపారు. పరమేశ్వర్ చిన్నతనంలోనే తల్లిదండ్రులు చనిపోయారు. తనకి ఒక చెల్లి ఉన్నది. దీనితో నర్మెటలో వారి అమ్మమ్మ దగ్గర ఉంటున్నారు. తన చెల్లి పెళ్లితో



పాటు తన పెళ్లి ఉన్నందున ఆర్థిక పరిస్థితి గురించి వాళ్ళ అమ్మమ్మకి, వాళ్ళ పెదనాన్నకి చెప్తూ బాధపడుతుండేవాడు. దీనితో జీవితం మీద విరక్తి చెందిన పరమేశ్వర్ సోమవారం ఉదయము నర్మెట గ్రామంలో తన అమ్మమ్మ వాడే బీపీ గోళీలు దాదాపు 20 వరకు మింగాడు. గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. సికింద్రాబాద్ లోని గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం ఉదయం రెండు గంటలకు మరణించినాడని అతని పెదనాన్న ఖాతా చంద్రయ్యరిచ్చిన ఫిర్యాదు మెరుపు కేసు నమోదు చేసినట్టు రాజగోపాల పేట ఎస్సై ఆసిఫ్ వివరించారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- మాజీ జడ్పీటీసీ రైల్వే బోర్డు సభ్యులు ధర్మ నాయక్

లింగాల, జూన్ 11 జనంసాక్షి
దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 11 ఏండ్ల పాలనలో కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని మాజీ జడ్పీటీసీ, రైల్వే బోర్డు సభ్యులు ధర్మ నాయక్ అన్నారు. బుధవారం లింగాల మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల కార్యశాల కార్యక్రమం బిజెపి మండలధ్యక్షులు గువ్వని నవీన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం మాజీ జడ్పీటీసీ, రైల్వే బోర్డు సభ్యులు ధర్మ నాయక్ మాట్లాడుతూ ప్రతి బిజెపి కార్యకర్త ఒక సైనికుడిలాగా పని చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రతి ఇంటికి చేరే విధంగా,అందుతున్నాయా అడిగి తెలుసుకోవాలన్నారు. బూత్ స్థాయి కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. జరగబోయే స్థానిక ఎన్నికల్లో గ్రామాల్లో బిజెపి సత్తా చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి శేఖర్, సైదులు, బీజేవైఎం మండల కార్యదర్శి సాయి సాగర్, బిజెపి మాజీ మండల అధ్యక్షులు సలేశ్వరం, సోషల్ మీడియా కన్వీనర్ శివ, శంకర్ గారు పార్టీ సీనియర్ నేత విష్ణు చారి, మహేశ్వరం హేమంత్ వెంకటయ్య సత్యనారాయణ మహేష్ పాల్గొన్నారు.



## మద్యం మత్తులో యువకుడిపై దాడి

### –విచారణకు వెళ్లిన గద్వాల పట్టణ పోలీసులపైనా దాడి

గద్వాల్ రూరల్, జూన్ 11 జనంసాక్షి
జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ రోడ్డు మార్గంలో ఉన్న కార్పెంటర్ షాపు దగ్గర మంగళవారం అర్ధరాత్రి మద్యం మత్తులో కొంతమంది వీరంగం సృష్టించారు. మల్దకల్ మండలం, పాల్వాయి గ్రామానికి చెందిన భరత్ కుమార్ పని నిమిత్తం గద్వాలకు వచ్చి తిరుగు ప్రయాణంలో గంజీ రోడ్డు నుండి వెళ్తుండగా బండిలో పెట్రోల్ అయిపోయి ఒక కర్పెంటర్ షాపు ముందు ఆగిపోవడంతో భరత్ కుమార్ బండి స్టార్ట్ చేసే ప్రయత్నం చెయ్యగా అక్కడే ఉన్న కర్పెంటర్ రాముడు తన కుటుంబ సభ్యులు ఇక్కడ మాషాపు ముందు బండి ఎందుకు ఆపవంటూ భరత్ కుమార్ తో వాగ్వాదానికి దిగగా తాను ఎంత చెప్పిన భరత్ కుమార్ పై రాముడితో పాటు వారి కుటుంబ సభ్యులు దాడి చేశారు. భరత్ కుమార్ అక్కడి నుండి వెళ్లి గద్వాల పట్టణ పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేయ్యగా విచారణ నిమిత్తం ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులతో కూడ రాముడు దురుసుగా మాట్లడుతూ ఒక కానిస్టేబుల్ పై దాడికి యత్నించాడు పరిస్థితి గమనించి ఎస్ఐ కల్యాణ్ కుమార్ ఘటన స్థలానికి చేరుకుని దాడికి యత్నించిన వారిని అదుపులోకి తీసుకుని గద్వాల పట్టణ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సంఘటన సమయంలో దాడి చేసిన రాముడితో పాటు వారి బంధువుల మద్యం మత్తులో ఉన్నారని ఒక వ్యక్తిపై దాడి చెయ్యడమే కాకుండా విచారణకు వెళ్లిన పోలీసులపై కూడా దాడి



చెయ్యడంతో పాటు వారి విధులకు ఆటంకం కలిగించినందుకు గాను రాముడు, మహేష్,మౌనేష్,కాంత చారి,శశికళ ఈ 8మందిపై కేసులు నమో దు చేశామని ఎస్ఐ కల్యాణ్ కుమార్ తెలిపారు.

## పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలి

- ఎంపీడీవోకు పంచాయతీ కార్యదర్శులు వినతి

చారకొండ, జూన్ 11 (జనంసాక్షి)
పంచాయతీ కార్యదర్శుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని మండలంలోని పంచా యతీ కార్యదర్శులు బుధవారం చారకొండ మం డల ఎంపీడీఓ ఇసాక్ హుస్సేన్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులు మాట్లాడుతూ గత 18 నెలలుగా పంచాయతీ బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని, వాటిని వెంటనే విడుదల చేయాలని అన్నారు. పంచాయతీలో తమ డబ్బులతో పనులు చేయించి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. గ్రామపంచాయితీ నిర్వహణలో భాగంగా ట్రాక్టర్ డీజిల్ భారమై ఇబ్బందులు పడుతున్నమని ఎంపిఓ వెంకటేష్ కు సంబంధిత ట్రాక్టర్ కీ లను అప్పగించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు గణేష్, రవిశంకర్, సురేందర్ రెడ్డి, వినోద్, మల్లేష్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు., అలివేలమ్మ,సుజాత



## ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయండి



- మదనాపురం ఎంఈఓ షేక్ ఫరూక్ హుస్సేన్

వనపర్తి,జూన్11(జనంసాక్షి):
బడి ఈడు కలిగిన పిల్లలు అందరినీ ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి వాటిని బలోపేతం చేయాలని మదనాపురం మండల విద్యాధికారి షేక్ ఫరూక్ హుస్సేన్ పిలుపునిచ్చారు. బుధవారం మదనాపురం మండల పరిధిలోని అజ్జకోల్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన గ్రామ సభలో ఎంఈఓ మాట్లాడారు. గ్రామములోని మూడు అంగన్ వాడి కేంద్రాల్లో బడి ఈడు కలిగిన 22 మంది విద్యార్థులు ఉన్నారని, వారందరినీ ప్రాథమిక పాఠశాలలోని మొదటి తరగతి లో చేర్పించాలని హెడ్మాస్టర్ టీచర్లను ఆదేశించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యాభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నాయని అన్నారు. ప్రాథమిక పాఠ శాల ప్రధాన ఉపాధ్యాయురాలు శ్రీమతి ప్రేమలత, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు శ సత్యనారాయణ గౌడ్, పీఆర్టీయు, మండల ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, గ్రామకార్యదర్శి, ఆశా అంగన్వాడీ కార్యకర్తలు కార్యకర్తలు గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.



### అంగన్వాడిలో పిల్లలను చేర్పించాలి

మల్దకల్ జూన్ 11(జనంసాక్షి) : మండల పరిధిలోని తాటికుంట అంగన్వాడి కేంద్రంలో ఏర్పాటు చేసిన అమ్మ మాట – అంగన్వాడి బడిబాట బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా సంక్షేమ అధికారిని సునంద హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మూడు సంవత్స రాల వయసుగల పిల్లలందరినీ అంగన్వాడి కేంద్రాలలో చేర్పించుటకు తల్లిదండ్రులు శ్రద్ధ చూపాలని, ప్రైవేటు పాఠశాలలకు దీటుగా అంగన్వాడీ కేంద్రంలో పూర్వ ప్రాథమిక విద్యా కార్యక్రమాల సిలబస్ బుక్స్ యాక్టివిటీ బుక్స్ ,ప్రీస్కూల్ మెటీరియల్ పిల్లలు నేర్చుకునే విధానాల గురించి టీచర్లకు ట్రైనింగ్స్ కూడా ఇచ్చారు. కార్యక్రమంలో అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు గర్భవతులకు వండిన ఎగ్ బిర్యానీ పరిశీ లించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు కృష్ణయ్య,ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగరాణి గర్భిణీ బాలింతలు అంగన్వాడీ టీచర్లు మంజుల, లక్ష్మీ నారాయణమ్మ, అనంతమ్మ,బాల బాలికలు తదితరులు పాల్గొన్నారు.

### ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలోనే చదవాలి

ప్రధానోపాధ్యాయులు మారేపల్లి శ్రీనివాసులు

జడ్చర్ల, జూన్ 11 (జనం సాక్షి): గ్రామంలోని ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలోనే చదవాలని కోడుగల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మారేపల్లి శ్రీనివాసులు పిలుపునిచ్చారు. మండల పరిధిలోని కోడుగల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మారేపల్లి శ్రీనివాసులు, ఉపాధ్యాయ బృందం బుధవారం ఈర్లపల్లి గ్రామం, ఈర్లపల్లి తండాలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల ప్రాధాన్యతను వివరించారు. ఉపాధ్యాయులు మల్లికార్జున్, తాహెర్, రామనాథం, రవికుమార్ గ్రామ పెద్దలు, తండా నాయకులు పాల్గొన్నారు. ప్రధానోపాధ్యాయుని విజ్ఞప్తి పట్ల గ్రామస్తులు సానుకూలంగా స్పందించారు. పిల్లల విద్యా భవిష్యత్తును బలపరచడానికి ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా తాము ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు.



# ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు వారికే కేటాయించాలి

**- ఎస్సీ ఎస్టీ కేసుల పరిష్కారంలో ప్రత్యేక చొరవ చూపాలి - ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య**



**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):** ఎస్సీ,ఎస్టీలపై దాడుల నివారణకు ప్రతీ నెల చివరి వారంలో పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అధికారులను ఆదేశించారు. బుధవారం నారాయణపేట కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆధ్వర్యంలో పోలీసు, రెవెన్యూ అధికారులు, ఎస్సీ,ఎస్టీ అభివృద్ధి, సంక్షేమ శాఖల అధికారులు, కుల సంఘాల నాయకులతో అట్రాసిటీ కేసులలో పురోగతి, భూ సమస్యలు, ఎస్సీ, ఎస్టీలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలు, ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో దళితలపై అణిచివేత,అసమానత్వం,అట్రాసిటీ లేని రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్న ఉద్దేశంతో కమిషన్ నిరంతరం పనిచే స్తోందని ఆయన స్పష్టం చేశారు. జిల్లాలో పెండింగ్ గా ఉన్న ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు సత్వర చర్యలుచేపట్టాలన్నారు.

జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ జిల్లాలో ఎస్సీ , ఎస్సీ అట్రాసిటీ కేసుల పరిష్కారం, నష్టపరిహారం చెల్లింపులు, రెసిడెన్షియల్ పాఠశాలల వివరాలు వంటి జిల్లా ప్రొఫైల్‌ను వివరించారు. జిల్లాస్థాయిలో వసతి గృహాల నిర్వహణ,విద్యా, వైద్యం అన్ని విభాగాలకు సంబంధించి ప్రత్యేక చర్యలు తీసుకుంటూ, ఎస్సీ,ఎస్టీల సంక్షేమం కోసం ప్రభుత్వం సూచనల మేరకు అన్ని చర్యలు తీసుకుంట మని,ఎస్సీ,ఎస్టీ కేసుల పరిష్కారం తదితర అంశాలకు సంబంధించి వెంటనే చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు.

షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి ఉమాపతి మాట్లాడుతూ.. జిల్లాలోని రెసిడెన్షియల్ పాఠశాలల్లో 10వ తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినట్లు తెలిపారు. కులాంతర వివాహాల క్రింద 8 జంటలకు రూ 2.50 లక్షల చొప్పున ప్రోత్సాహకాన్ని అందించామని తెలిపారు. నిధులు వచ్చిన వెంటనే మిగతా వారికి ప్రోత్సాహకం అందించడం జరుగు తుందన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ ఇన్ యువ వికాసం పథకం క్రింద ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎస్సీ, ఎస్టి కోటా ప్రకారం మంజూరు చేయాలని కమీషన్ చైర్మన్ పేర్కొన్నారు.

జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారానికి పోలీసు శాఖ పరంగా అన్ని చర్యలు తీసుకుంటామని, కమిషన్ చైర్మన్ సూచించిన సలహాలు, సూచనలను తప్పక పాటిస్తామని తెలిపారు.

అనంరతం అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్, డీఎస్పీ నల్లపు లింగయ్య మాట్లాడారు. ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బాధితుల సమస్యల పై వినతి పత్రాలను స్వీకరించారు. కమిటీ సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణ,నీలా దేవి, రాంబాబు నాయక్,రెణికుంట్ల ప్రవీణ్, ఆర్డీఓ రామ చంద్రనాయక్, జెడ్పి సీఈవో శైలేష్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జయ చంద్రమోహన్, డిఆర్డిఏ మొగులప్ప, డీ టి డబ్ల్యు ఓ జనార్ధన్, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, కుల సంఘ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి ఆటోలు నడిపితే జైలు

**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**





**వనపర్తి బ్యూరో, జూన్ 11 జనంసాక్షి** ప్రయాణికులను, విద్యార్థులను తీసుకెళ్లే ఆటో డ్రైవర్లు, ఆటోలను నడిపే సమయంలో తప్పకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఎస్ ఎల్ వి, గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నియమాలు,రోడ్డు ప్రమాదాల నివారణకు ఆటో డ్రైవర్లకు వనపర్తి సీఐ, కృష్ణయ్య, ట్రాఫిక్ ఎస్సై, సురేందర్ వనపర్తి పట్టణ ఎస్సై, హరిప్రసాద్, ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ట్రాఫిక్ అవగాహన కార్యక్రమానికి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఆటో డ్రైవర్లకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నియంత్రణలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని అప్పుడే ప్రమాదాల సంఖ్యను తగ్గించగలుగుతామని ప్రజలు, వాహనదారులకు ట్రాఫిక్ సిగ్నల్స్ పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఆటోలో ప్రయాణించే ప్రయాణికుల పట్ల మర్యాదగా ప్రవర్తిస్తూ, రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని అప్పుడే ప్రమాదాల సంఖ్యను తగ్గించగలుగుతామని ప్రజలు, వాహనదారులకు ట్రాఫిక్ సిగ్నల్స్ పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసమే అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తు న్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో . వనపర్తి సీఐ, కృష్ణయ్య, వనపర్తి పట్టణ ఎస్సై, హరిప్రసాద్, ట్రాఫిక్ ఎస్సై, సురేందర్, ట్రాఫిక్ పోలీసు సిబ్బంది , ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులకు దక్కని ఇందిరమ్మ ఇల్లు : బీఎస్పీ



**వెల్దండ, జూన్ 11 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ కార్యక్రమ ంలో కాంగ్రెస్ వాళ్లే చేజకించుకోవడం సిగ్గుచేటు అని బిఎస్పి మండల అధ్యక్షుడు ఈదులపల్లి అనిల్ కుమార్ మండల కార్యదర్శి శివప్రసాదు విలేకరుల సమావేశంలో అన్నారు. మండలంలో 450 ఇండ్లు మంజూరు కాగా ఇల్లు లేని పేదవారు కాంగ్రెస్ లీడర్లకి కనబడట్లేదా అనివారు మండిపడ్డారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వాన్నికి సరైన బుద్ధి చెప్తామని తెలియజేశారు.

# పేదల నడ్డి విరుస్తున్న మోడీ సర్కార్

**- తెలంగాణను అప్పుల కుప్పగా మార్చిందే కేసీఆర్ - మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీత రావు**

**మెదక్ జిల్లా బ్యూరో, జూన్ 11 (జనం సాక్షి) :** కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ సర్కార్ గ్యాస్, నిత్యావసర ధరలు పెంచి పేదల నడ్డి విరుస్తుందని మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీత రావు విమర్శించారు. జై బీమ్ జై బాపు జై సంవిదాన్ కార్యక్రమం లో భాగంగా మెదక్‌లోని గోల్కొండ వీధిలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా మహనీయుల విగ్రహాల ముందు నిరసన తెలిపారు. సందర్భంగా సునీత రావు మాట్లాడుతూ మోడీ సర్కార్ కార్పొరేట్ శక్తులకు తొత్తులుగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చింది కేసీఆర్ అని, దానిని సరిచేసుకుంటూ పేదలకు సంక్షేమ పథకాలు అందించేలా కాంగ్రెస్ ప్రభుత్వం కృషిచేస్తుందన్నారు. పదేండ్లలో బిఆర్ఎస్ పెద్దలు దోచుకున్నదంతా కక్కిస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకం దేశానికే ఆదర్శమని కొనియాడారు. రాష్ట్రంలో మహిళా కాంగ్రెస్‌ను బలోపేతం చేయడమే లక్ష్యంగా బూత్ స్థాయి కమిటీలు వేస్తామన్నారు. రేవంత్ సర్కార్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలతో లబ్దిదారులంతా ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. గడప గడప కు ప్రభుత్వ పథకాలు చేరేలా మహిళా కాంగ్రెస్ కార్యకర్త కృషిచేస్తారన్నారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులను కలిసి



సన్నబియ్యం అమలు తీరును తెలుసుకొని అక్కడే భోజనం చేశారు. ఈ కార్యక్రమం లో మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గంగుల అంజలి యాదవ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోరికాల అనుసూర్య,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆవుసుల భవాని,జిల్లా నాయకులు ముక్తా బాయి, అరుణ, కమల, స్వరూప, స్వప్న, మల్లేశ్వరి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాల్లో ఎక్సైజ్ అధికారులు విస్తృత దాడులు

**- 400 బెల్లం పానకం ధ్వంసం, 10 లీటర్ల నాటుసార స్వాధీనం, ఒకరిపై కేసు నమోదు**

**- కల్వకుర్తి ఎక్సైజ్ సీఐ వెంకటరెడ్డి**

**చారకొండ, జూన్ 11 (జనంసాక్షి)** గ్రామాలలో నాటు సారాయి తయారుచేసి విక్రయిస్తే చట్ట ప్రకారంగా కఠిన చర్యలు తీసుకుంటామని కల్వకుర్తి ఎక్సైజ్ సీఐ వెంకట్ రెడ్డి అన్నారు. బుధవారం చారకొండ మండల కేంద్రంతో పాటు గోకారం, కమాల్ పూర్ గ్రామాలలో విస్తృతంగా నాటు సారా స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ వివిధ గ్రామాల్లో దాడుల్లో 400 బెల్లం పానకం ధ్వంసం చేసి , పది లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకొని, ఒకరిపై కేసు నమోదు చేశామని చెప్పారు. దాడుల్లో ఎన్ ఫోర్స్ మెంట్ సీఐ వెంకటేశ్వర్ రెడ్డి, ఎక్సైజ్ పోలీసులు పాల్గొన్నారు.

# వ్యవసాయ పోలంలో మందు సీసాలు పగల గోట్టడం వల్ల రైతులకు నష్టం : ఎస్సై



**లింగాల, జూన్ 11, జనంసాక్షి:** పంట పోలాల్లో మద్యం సేవించి సీసాలను పగులగొట్టడం వల్ల రైతులకు తీవ్ర నష్టం జరుగుతుందని ఎస్సై వెంకటేశ్వర్లు గౌడ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని పద్మనపల్లి గ్రామంలో శ్రీకాంత్ అనే వ్యవసాయ పోలంలో మద్యం సేవించి సీసాలు పగలగోట్టారని సమాచారం అందడంతో వ్యవసాయ పోలం వద్దకు వెళ్ళి క్షణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్సై వెంకటేశ్వర్లు గౌడ్ మాట్లాడుతూ పంటలు పండించే వ్యవసాయ పోలాల్లో మద్యం సేవించి సీసాలను పగలగోట్టడం వల్ల అన్నదాతలకు తీవ్ర నష్టం జరుగుతుందని అన్నారు. రైతులు దుక్కి దునేటప్పుడు మూగజీవాలకు,రైతులకు గుచ్చుకొని గాయాలు అయి రక్తస్రావంతో తీవ్ర ఇబ్బందులకు గురై నష్టం జరుగుతుందని గ్రామంలోని యువకులకు అవగాహన కల్పించారు. ఎవ్వరైనా పోలాల్లో మద్యం సేవించి సీసాలను పగలగోట్టినట్లయితే డయల్ 100 కాల్ చేయాలని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సూచించారు.

# సదస్సు సద్వినియోగం చేసుకోవాలి

**- జిల్లా సేవాదళ్ ఉపాధ్యక్షులు - కొయ్యల పుల్లయ్య**



**వెల్దండ, జూన్ 11 (జనంసాక్షి) :** భూభారతి సదస్సు రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ ఉపాధ్యక్షులు కొయ్యల పుల్లయ్య తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన ప్రతిష్టత్మకంగా చేపట్టిన వెల్దండ గ్రామ శివారులోని ప్రజలకు ఎటువంటి భూ సమస్యలు ఉన్న రేపు వెల్దండ పట్టణ కేంద్రంలో రైతు వేదిక వద్ద సదస్సు జరుగుతుందన్నారు. దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# భూభారతితో భూ సమస్యల పరిష్కారం

**– మద్దూరు తహాశీల్దార్ మహమ్మద్ అబ్దుల్ గపూర్ రహీం**

**చేర్యాల/మద్దూరు జూన్ 11 (జనంసాక్షి) :**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారత్ చట్టంలో అన్ని భూ సమస్యలు పరిష్కరించబడతాయని మద్దూరు తహాశీల్దార్ మహమ్మద్ అబ్దుల్ గపూర్ రహీం అన్నారు. బుధవారం మండలంలోని మర్మముల గ్రామంలో భూభారతి రెవెన్యూ సదస్సును నిర్వహించారు ఈ సదస్సులో రైతుల వద్ద నుండి సమస్యల వినతి పత్రాలను స్వీకరించి వారికి రసీదులు అందించారు. ఎమ్మార్ఐ గొడుగు రమేష్, సిబ్బంది పిల్లి వెంకటేశం,రాజు రైతులు జంగిలి యాదగిరి, ఆంజనేయులు, స్వామి, మల్లేశం పాల్గొన్నారు.

### రైతుల సమస్యలను పరిష్కారం కోసం భూభారతి సదస్సులు : ఝాన్సీ రాణి



**మల్దకల్, జూన్ 11 (జనంసాక్షి) :** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం ఎల్కూర్, మద్దెలబండ గ్రామాలలో బుధవారం భూభారతిపై అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సదస్సులో రైతులు భూ సమస్యలు పెండింగ్లో ఉన్న వాటిని పరిష్కారం కోసం అధికారులు గ్రామాలలో సమస్యలను పరిష్కారం చేయనున్నారు. ప్రతి ఒక్కరు గ్రామాలలో రైతులు భూభారతి సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని ఇన్చార్జి తాసిల్దార్ ఝాన్సీ రాణి అన్నారు.ఏల్కూరు గ్రామంలో భూభారతి సదస్సులో 140 దరఖాస్తులు తీసుకున్నారు.మద్దెలబండ భూభారతి సదస్సులో 135 దరఖాస్తులను రైతుల నుండి స్వీకరించారు. అదేవిధంగా సీనియర్ అసిస్టెంట్ కరీం,డిప్యూటీ తాసిల్దార్ విమోచన కలిసి రైతుల నుండి దరఖాస్తులను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్ఐ మధు,ఏఆర్ఐ మహేందర్ సిబ్బంది చవాన్,శీను తదితరులు పాల్గొన్నారు.

### కంబాలాపూర్‌లో రెవెన్యూ సదస్సు

**శ్రీరంగాపూర్, జూన్ 11 (జనం సాక్షి)**



శ్రీరంగాపూర్ మండల పరిధిలోని కంబాలాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తెచ్చిన భూభారతి రెవెన్యూ చట్టం అమలులో భాగంగా భూ సంబంధిత సమస్యల పరిష్కారం కోసం రెవిన్యూ సదస్సులను ఏర్పాటు చేసినట్లు తాసిల్దార్ రాజు తెలిపారు. ఈ సదస్సులో రైతులందరూ తమ సమస్యల ను దరఖాస్తు రూపంలో సమర్పించి పరిష్కరించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రైతులకు సంబంధించిన దరఖాస్తులు చేసుకోవాలని తాసిల్దార్ రాజు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ రాజు,డిప్యూటీ తాసిల్దార్ అనురాధ, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాధాకృష్ణ, భాను ప్రకాష్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి ఆంజనేయులు,వి ఆర్ ఏ రాములు, మహేష్,ఎస్ బక్కయ్య , పులేందర్ రెడ్డి, ఎం నరసింహ, బీచుపల్లి,రైతులు ప్రజాప్రతినిధులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### భూభారతితో భూ సమస్యల పరిష్కారం

**- ఉర్కొండ తహసిల్దార్ యూసుఫ్ అలీ**

**ఉర్కొండ జూన్ 11, (జనం సాక్షి)**



భూభారతి రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని మండల తహసిల్దార్ యూసుఫ్ అలీ తెలియజేశారు. బుధవారం ఉర్కొండ మండల కేంద్రంలోని రైతు వేదికలో రెవిన్యూ సదస్సును ఏర్పాటు చేశారు. డిప్యూటీ తాసిల్దార్ శ్రీను జగబోయిన్ పల్లి గ్రామంలో రైతు సదస్సును నిర్వహించారు. జూన్ 3 నుండి ప్రారంభమైన రెవిన్యూ సదస్సులు బుధవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ వారం రోజుల నుండి రైతు సదస్సులో భూ సమస్యల కొరకు వచ్చిన దరఖాస్తులను పరిశీలించి రైతులకు తగిన న్యాయం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ లు రాఘవేందర్ ,నరేష్ కుమార్ రెవెన్యూ సిబ్బంది , నాయకులు గుంజ ఆదినారాయణ, అరిఫ్, మాజీ సర్పంచులు రాజయ్య, శ్రీనివాసులు,స్థానిక తాజా మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి పాఠశాలలు పునఃప్రారంభం

**- డీఈఓ రమేష్ కుమార్**

**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, జూన్ 11(జనంసాక్షి):**



నూతన విద్యా సంవత్సరంలో విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణం పాఠశాలల్లో ఉండేలా చర్యలు తీసుకున్నామని, సౌకర్యాలు, నాణ్యమైన విద్యను అందించడం ద్వారా ఈ ఏడాది మెరుగైన ఫలితాలు సాధించడమే ధ్యేయమని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖాధికారి ఏ. రమేష్ కుమార్ తెలిపారు. నేటి నుంచి పాఠశాలలు పునఃప్రారంభం కానుండటంతో అందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసామని తెలిపారు. విద్యా సంవత్సరం ప్రారంభం రోజు పాఠశాలకు వచ్చే విద్యార్థులు ఆహ్లాదకర వాతావరణంలో అడుగుపెట్టేలా చర్యలు తీసుకున్నామని చెప్పారు. ఇప్పటికే జిల్లావ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలు పరిశుభ్రంగా ఉండేలా, చక్కని వాతావరణం కల్పించేలా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశాల మేరకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. విద్యార్థులకు ఎటువంటి సమస్యలూ లేకుండా ఫర్నిచర్, తరగతి గదుల పరిశుభ్రత సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.ఈ నూతన విద్యా సంవత్సరం 2025-26 విద్యా సంవత్సరంలో విద్యా ప్రమాణాలు మెరుగుదలకు పాఠశాలల ప్రారంభం నుంచే చర్యలు తీసుకుంటున్నామని డిఇఓ స్పష్టం చేశారు. అందులో భాగంగానే గత నెలలోనే జిల్లా వ్యాప్తంగా ఉన్న ఉపాధ్యాయులందరికీ రెండు విడతలుగా సబ్జెక్ట్ ఉపాధ్యాయులకు బోధనపై శిక్షణా తరగతులను పూర్తి చేసినట్లు తెలిపారు.పాఠశాలల ప్రారంభం నాటికి బోధనలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చర్యలు, మెలకువలు, సబ్జెక్టుల వారిగా వివరించేందుకు ఉపాధ్యాయులకు రెండు దశల్లో శిక్షణా తరగతులు చేపట్టామని తెలిపారు.ఈ ఏడాది ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించేందుకు జూన్ 6వ తేదీ నుంచి గ్రామాల్లో బడిబాట ద్వారా ప్రచారం జరిగిందని, ఈ వారమంతా ఉపాధ్యాయులు ఆ పనిలో ఉంటారన్నారు. దీంతోపాటు అంగన్వాడీలో చదివిన పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించే ప్రక్రియ సాగుతోందని, ప్రభుత్వం విద్యార్థులకు అందించే సౌకర్యాలు, విద్యా బోధన గురించి వివరించి, గత ఏడాది కంటే ఎక్కువ మంది చేరేలా కృషి చేస్తున్నట్లు డిఈఓ తెలిపారు. ఈ ఏడాది విద్యా ప్రమాణాల మెరుగుదలతో పాటు మెరుగైన ఫలితాల సాధన కోసం విద్యా సంవత్సరం ఆరంభం నుంచే సబ్జెక్ట్ టీచర్లకు బాధ్యత అప్పగిస్తామని, పాఠ్యాంశాలు బోధించిన వెంటనే అదనపు స్టడీ అవర్స్ నిర్వహించడం, జరిగిన ప్రతి పాఠంపై పరీక్ష పెట్టడం వంటి ప్రణాళికలను అమలు చేసి పదో తరగతిలో కూడా గత ఏడాది కంటే మెరుగ్గా ఫలితాలు ఉండేలా కార్యాచరణ ప్రణాళిక అమలు చేస్తామని డీఈవో తెలిపారు. ప్రధానోపాధ్యాయులకు పలు సూచనలు సూచించారు.

## ప్రజలకు అండగా నిలబడేది కమ్యూనిస్టులు మాత్రమే

**- సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.వెంకటస్వామి**

**గద్వాల్ రూరల్, జూన్ 11 జనంసాక్షి**




సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ గురించి బిజెపి నాయకులు మాట్లాడిన తీరు అభ్యంతరకరతంగా హాస్యాస్పదంగా ఉందని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.వెంకటస్వామి అన్నారు. బుధవారం సిపిఎం జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పహాల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్ పై భారత ప్రభుత్వం ఆపరేషన్ సింధూర్ పేరుతో చేసిన యుద్ధాన్ని దేశంలోని ప్రతిపక్ష పార్టీలతో సహా వామపక్ష పార్టీలు సిపిఎం కూడా అభినందించాయని, ఉగ్రవాదుల చర్యలను ఖండిస్తూ దేశవ్యాప్తంగా సిపిఎం పార్టీ నిరసన కార్యక్రమాలు కూడా చేసిందని గుర్తు చేశారు. యుద్ధం సందర్భంగా అమెరికా అధ్యక్షుడు ట్రంపు మేము జోక్యం చేసుకొని మాట్లాడటం వల్లే యుద్ధ విరమణ జరిగిందని ప్రకటించడం పట్ల భారత ప్రధానమంత్రి మాట్లాడకపోవడాన్ని దేశంలోని ప్రతిపక్ష పార్టీలన్నీ తప్పు పట్టాయని,భారత దేశంలో ట్రంప్ జోక్యం ఏంటని ప్రశ్నించారని ఈ విషయాలనే సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ ప్రజలకు చెప్పటంలో తప్పు ఏముందని అన్నారు.సంకుచిత భావజాలం ఉన్నది బిజెపి నాయకులకేనని కమ్యూనిస్టులు అంతర్జాతీయ వాదులని తెలిపారు.భారతదేశంలో ఒకవైపు నిరుద్యోగం ఆకలి చావులు సంభవిస్తుంటే ప్రపంచంలో నాలుగవ ఆర్థిక శక్తిగా ఎదుగుతుందని ప్రకటించుకోవడం ప్రజలను మభ్య పెట్టడమేనని అన్నారు. సమావేశాలకు మాత్రమే పరిమితమై మాట్లాడే అలవాటు కమ్యూనిస్టులకు ఉండదని తెలిపారు.కార్పొరేట్ పెట్టుబడిదారుల నుండి లక్షల కోట్ల రూపాయలు విరాళాలు పొందిన పార్టీల్లో దేశంలో మొదటి స్థానంలో బిజెపి పార్టీ ఉన్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించిన విషయం బిజెపి నాయకులు మరిచినట్టు ఉన్నారని ఎద్దేవా చేశారు. కమ్యూనిస్టు నాయకుల గురించి మాట్లాడే ముందు వాస్తవాలు తెలుసుకోవాల్సిందే బిజెపి నాయకులేనని అన్నారు.ఈ సమావేశంలో ఉప్పేరు నరసింహ,రాజేష్,రంగన్న,కళ్యాణ్,కృష్ణ తదితరులు ఉన్నారు.

## ప్రజల ప్రాణాలా.. కార్పొరేటర్ల లాభాలా ? : సిపిఎం



**గద్వాల్ రూరల్, జూన్ 11 జనంసాక్షి**

తెలంగాణ ప్రభుత్వానికి ప్రజల ప్రాణాల ముఖ్యమో లేకపోతే కార్పొరేటర్ల లాభాలు ముఖ్యమో తేల్చుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఉప్పేర్ నరసింహ అన్నారు. జిల్లా కమిటీ పిలుపు మేరకు బుధవారం ధరూర్ మండల కేంద్రంలో ఇథనాల్ పరిశ్రమకు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని ఏ ప్రభుత్వానికైనా ప్రజల ప్రాణాలు పర్యావరణ పరిరక్షణ ముఖ్యమని తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ మాత్రం ప్రజల ప్రాణాలను పణంగా పెట్టి పర్యావరణ పరిరక్షణకు తిలోదకాలు ఇచ్చి జీవావరణ వ్యవస్థను ధ్వంసం చేయడానికి రాజోలి మండలం పెద్ద ధన్వాడ గ్రామంలో ఇథనాల్ పరిశ్రమ ఏర్పాటుకు నిరంకుశంగా ముందుకు వెళుతున్నదని విమర్శించారు. కార్పొరేటర్ సైన్యం నుండి బౌన్సర్లు రైతులపై ప్రజలపై దాడి చేసిన కంపెనీ యాజమాన్యాన్నీ వదిలేసి,రైతులపై అక్రమ కేసులు బనాయించి రైతులను జైల్లో పెట్టారని విమర్శించారు. తక్షణమే ఇథనాల్ పరిశ్రమకు ఇచ్చిన అనుమతులు రద్దుచేసి, కంపెనీ యాజ మాన్యంపై కేసులు నమోదు చేసి, రాజోలి ఎస్ఐపై విచారణ జరిపి శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని, అరెస్టు చేసిన రైతులను విడుదల చేయాలని ధన్వాడ గ్రామంలోకి రాజకీయ పార్టీలు సామాజిక ప్రజాసంఘాలకు పరామర్శించడానికి అనుమతి ఇవ్వాలని లేని పక్షంలో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మేకల నరసింహులు మోష వినయ్ ఆంజనేయులు దేవదాస్ ప్రవీణ్ తిమ్మప్ప గోవిందు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలు అందజేత

**చిలప్ చేడ్, జూన్ 11 జనంసాక్షి :**



మండలంలోని సోమక్కపేట గ్రామ పంచాయతీలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇండ్ల మంజూరి పత్రాలను పంచాయతీ సెక్రెటరీ మోహన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ప్రతి లబ్ధిదారులు ఇంటి స్థలం 40 చ.పు గజాలకు తగ్గకుండా 60 చ.పు గజాలకు మించకుండా ఇంటిని నిర్మించుకోవాలని ప్రభుత్వం సూచించిందన్నారు. ప్రభుత్వం సూచించిన కొలతల మేరకే ఇంటిని నిర్మించిన వారికి ప్రభుత్వం బిల్లులు చెల్లిస్తూది అని అన్నారు. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు పంచాయతీ కార్యదర్శి మోహన్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మల్లేశం,నాయకులు దుర్గచలం,సుధాకర్, ఆంజనేయులు, కుమార్,రాజు,శేఖర్,విటల్, తదితరులు ఉన్నారు.

### గణేష్ పూర్‌లో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల అందజేత

**న్యాల్ కల్, జూన్ 11, (జనం సాక్షి) :** మండలంలోని గణేష్ పూర్ గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందజేశారు. బుధవారం గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, ఇందిరమ్మ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అర్హులైన పలువురికి మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఇందిరమ్మ గృహలక్ష్మి కమిటీ సభ్యులు మోహన్ రెడ్డి, జాకీర్ మియా, మున్నప్ప, లక్ష్మి, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

